ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

15.8.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 67 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




# భారీ క్లౌడ్ బరస్ట్

## మాచైల్ మాతా యాత్ర మార్గంలో విషాదం

జమ్ముకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటు చేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొన్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.

- 46మంది మృతదేహాలు లభ్యం
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

4








# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

## తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి

### మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

### 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి.. 22 నాటికి మాకు ఇవ్వండి

### బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ

### ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 14:** ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల

మిగతా 4 లో

## 'ఓట్ చోర్' పదం వాడొద్దు

04

ఆధారాలుంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి

రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు




## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

### ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా దళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 14:** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు.

మిగతా 2 లో

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష

02





02

## అఖండ భారత్ తప్పదు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



02

## మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం



03

## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



## టూరిస్టుల భద్రతకు ప్రత్యేక దళం

- తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు

02



## సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

02




## అమ్మవారి విగ్రహం భద్రపర్చండి

- పెద్దమ్మ గుడి కూల్చివేతపై వివరాలు సమర్పించండి: హైకోర్టు

02

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష**

**నల్గొండ, ఆగస్ట్ 14:** నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మీ ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# అమ్మవారి విగ్రహం భద్రపర్చండి

**పెద్దమ్మ గుడి కూల్చివేతపై వివరాలు సమర్పించండి**

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

# బీఫ్ లవర్‌కు హైకోర్టు మొట్టికాయలు

**హైదరాబాద్, ఆగస్టు 14 :** హైదరాబాద్‌లోని హైకోర్ట్ వేదికపై గురువారం ఓ విచిత్రమైన పరిస్థితి చోటుచేసుకుంది. శుక్రవారం బీఫ్ అమ్మకాలపై నిషేధం ఎత్తివేయాలని కోరుతూ బీఫ్ తినే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్ట్ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి.. 'బీఫ్ తినాలనుకుంటే ముందు రోజు కొనుక్కుని రేపు తినవచ్చు కదా.. అలా ఎందుకు పిటిషన్ వేసారు'? అని ప్రశ్నించారు. బీఫ్ అమ్మేవాళ్లు ఎలాంటి పిటిషన్ దాఖలు చేయలేదని తెలిపారు. తన వాదనలో, బీఫ్ అమ్మకాలను ఎందుకు నిషేధించకూడదో పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి చెప్పలేకపోయాడు. దీనిపై హైకోర్ట్ పిటిషన్‌ను కొట్టి వేస్తేనే సరిపోతుందని తీర్పు ఇచ్చింది. పిటిషన్ వేసిన వ్యక్తి విచారణలో మౌనంగా ఉండటం ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమైందని హైకోర్ట్ పేర్కొంది. ఈ పిటిషన్ సర్వత్రా చర్చకు దారితీసింది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

**అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన : గడ్కరీ**



**నాగపూర్, ఆగస్ట్ 14:** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు– విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ –టె–క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు– ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు– హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు. ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళు లు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు–ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం–2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷–ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

**వర్షాలపై అప్రమత్తంగా ఉండండి**

**తక్షణ సహాయ చర్యలకు సిద్దం కావాలి**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

**డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం**



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ– వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ– ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు– కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.



# టూరిస్టుల భద్రతకు ప్రత్యేక దళం

- తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు
- డీజీపీ డాక్టర్ జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు– రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం డీజీపీ కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డీజీపీ మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎండి వి క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు– పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్ల కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ –2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

**దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు**

**హైదరాబాద్,ఆగస్ట్14(ఆర్ఎన్ఎ):** ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు– ముంబయి, సూరత్, దిల్లీ, నోయిడా, జైపుర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు– ఫ్రీజ్ చేసినట్లు– ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు–, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ –క్రై–ం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు–బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు– కాజేసినట్లు– ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు– గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు– గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

# మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రీశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ– మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు–హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్–20కి సవరణ చేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
15 ఆగస్టు 2025
కరీంనగర్
3

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే..
- ప్రభుత్వ తీరుపై కెటిఆర్, హరీష్





హైదరాబాద్, ఆగస్ట్ 14: వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.



# యూపీలో మాఫియాకు చెక్

- యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు
- ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం
- పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ

**లక్నో, ఆగస్ట్ 14:** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే.. తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తన తోపాటు అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. అతీక్, అష్రాఫ్ దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌ను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

# సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్ట్14:** సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.



# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్‌డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.





# సిఎంతో అందెశ్రీ, రాహుల్ భేటీ

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# బేంగబజార్‌లో కూలిన భవనం



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రేలాపనలు మానండి

## పాక్ నేతలకు జైశ్వాల్ హెచ్చరిక



**న్యూఢిల్లీ,ఆగస్ట్14 :** పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్-ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు (శీషశ). అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చగొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు. ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ఆప ఃషస).. భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు. తమ అస్థిత్వానికి భారత్ ముప్పు తీసుకువచ్చే పరిస్థితి ఎదురైతే ప్రపంచంలో సగభాగాన్ని నాశనం చేస్తామంటూ బెదిరించారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది.

# రాహుల్‌ను విమర్శించే అర్హత లేదు

## రఘునందన్ రావు వ్యాఖ్యలకు అద్దంకి కౌంటర్



**హైదరాబాద్, ఆగస్ట్ 14 :** రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత రఘునందన్ రావుకు లేదని, బిఆర్ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచి హరీష్‌రావుతో ఒప్పందం చేసుకొని రఘునందన్ రావు మెదక్ ఎంపి అయ్యారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా రఘునందన్ రావు, రాహుల్ గాంధీకి ఉందని ఆయన అన్నారు. పెద్ద వాళ్లపైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని రఘునందన్ రావు అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రఘునందన్ రావుకు అంత సీన్ లేదని, రఘునందన్ రావుకు బిజెపిలో అంత బేస్ లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము రఘునందన్ రావుకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే రఘునందన్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చనిపోయిన వాళ్లతో టి తాగే అద్భుత అవకాశం ఈసీ రాహుల్ గాంధీకి ఇచ్చిందని, చనిపోయిన వాళ్లు ఏకంగా సుప్రీంకోర్టులో ప్రత్యక్షమవుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఈసీ నీళ్లు మింగుతోందని వారి బండారం బయటపడుతుందన్న భయంతో బిజెపి నాయకులు న్నారని ఆయన అన్నారు. మీరెంత మాట్లాడినా ఉపయోగం లేదని, మీ కథను మా రాహుల్ గాంధీ ముగిస్తారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

**సంపాదకీయం**



# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది!

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రూ.2 బియ్యం ఇస్తే.. ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువగలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# ప్రజలను అవమానించొద్దు

## 'ఓట్ చోర్' పదం వాడొద్దు

- ఆధారాలుంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి
- రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 14:** దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి–ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951–52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిసృహ్పలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడంవంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మొదటి పేజీ తరువాయి

మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దాని ని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిం చారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడాని కి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్‌ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు



వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు– ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# కాశ్మీర్‌లో భారీ క్లౌడ్ బరస్ట్

**శ్రీనగర్, ఆగస్ట్ 14:** జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు– సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు– అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు– చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ–లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు– చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు– చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు– అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ–కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు– చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్–స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.







ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 15 ఆగస్టు 2025 కరీంనగర్ 5

# ప్రకృతి పర్యావరణం పై పిల్లలకు అవగాహన సదస్సు



**నేటి సాక్షి కాగజ్నగర్ ఆగస్టు 14 :** కాగజ్ నగర్ పట్టణంలో ఫాతిమా కాన్వెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ . ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి ప్రకృతి – పర్యావరణం అవగాహన కొరకు మొక్కల పెంపకాల కేంద్రాల సందర్శన. గురువారం రోజున ఫాతిమా కాన్వెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్లవరీ ,సిస్టర్ దనియా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి ప్రకృతి – పర్యావరణం (ఈ సి ఓ)గురించి పిల్లలకు అవగాహన కల్పించుట కొరకు వేంపల్లి గ్రామంలోని అటవీ శాఖకు చెందిన మొక్కల పెంపకం కేంద్రాన్ని సందర్శించడం జరిగినది. దీనిలో భాగంగా అక్కడి అటవీ శాఖ అధికారులు, హేమలత.ఎఫ్ .ఆర్. ఓ మరియు వారి శాఖ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా సహకరించి ప్రకృతి పర్యావరణ సంరక్షణలో చెట్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. మొక్కలను పెంచే విధానం మరియు ప్రతి చెట్టు మొక్క పేర్లను విద్యార్థులకు వివరించారు మరియు కలప మానవాళికి ఎలా ఉపయోగపడుతుందో వివరించారు .జీవవైవిద్యం గురించి వివరించారు తదుపరి కాగజ్ నగర్ మండలంలోని జంబుగా గ్రామంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధీనంలో గల పండ్లతోటల కేంద్రాన్ని సందర్శించడం జరిగినది. అక్కడ హెచ్ .ఇ .ఓ జయరాజ్ .మరియు వారి సిబ్బంది పిల్లల అందరినీ చక్కగా ఆహ్వానించి పిల్లలకు మామిడి మొక్కలు అంటు కట్టే విధానం, అలంకరణ మొక్కలు వాటి ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు. వివిధ మొక్కల పేర్లను తెలిపారు. ఈ సందర్భంగా తోటలో అందరం కలిసి రెండు మామిడి మొక్కలను నాటడం జరిగింది ఈ విధంగా పాఠశాల ఎకో క్లబ్ ద్వారా. ఈ కార్యక్రమంలో ఇ స్కూల్ యాజమాన్యం పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి

## బాపట్ల ఆర్డిఓ గ్లోరియా



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (బాపట్ల టౌన్) :** విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ప్రతి ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా ఆహార పొట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులను అభినంది స్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, తమ చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి, షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం



## సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి

**నేటి సాక్షి కోరుట్ల టౌన్ :** బడుగు, బలహీన వర్గాలు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని జాతీయ నేత కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్ పేర్కొన్నారు. గురువారం కోరుట్ల డివిజన్‌లోని సి. ప్రభాకర్ భవన్‌లో సుతారి రాములు అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సిపిఐ ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలని, పార్టీ చరిత్రను పల్లె పల్లెలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక చర్యలపై, కార్మిక, ప్రజా, రైతు సమస్యలపై చర్చలు జరపనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు కూడా ఈ మహాసభలో రూపుదిద్దు కుంటాయని పేర్కొన్నారు. అలాగే వచ్చే నెల సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సిపిఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చెన్న విశ్వనాథం జిల్లా కార్యదర్శిగా, ఇరుగురాల భూమేశ్వర్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎత్తండి భూమయ్య, ఎండి ఉస్మాన్, అక్రమ్ పాషా, సనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్న తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

- కోరుట్ల మద్దెల చెరువు..ఎర్దండి గంగానది లను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**నేటి సాక్షి కోరుట్ల రాధారపు నర్సయ్య :** జగిత్యాల జిల్లాలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు, పశువుల కాపరులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హెచ్చరించారు. గురువారం ఆయన ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం, కోరుట్ల పట్టణ కేంద్రంలోని మద్దెల చెరువు, మత్తడి కాలువను ప్రత్యక్షంగా పరిశీలించారు.

## లోతట్టు ప్రాంతాల వాసులు బి అలెర్ట్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వర్షపాతం పెరిగినప్పుడు వాగులు, చెరువులు, కుంటలు వంటి లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టాలు ఒక్కసారిగా పెరగవచ్చు. కాబట్టి ఆ ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని సూచించారు.

## రైతులు.. కాపరులు జాగ్రత్త

వ్యవసాయ రైతులు, గొర్రెలు%-%మేకలు, పశువుల కాపరులు కూడా వర్షాల సమయంలో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మేత కోసం ప్రవాహ ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రోజుల్లో అత్యధిక వంషపాతం ఉండే అవకాశం ఉన్నందున, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణతో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామాలు, పట్టణాల్లో రాత్రింబవళ్లు మానిటరింగ్ చేయాలని, అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది సహకారంతో రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ పర్యటనలో సంబంధిత అధికారులు ప్రాంతాల వారీగా నీటి మట్టాల వివరాలు, వర్షపాతం స్థితి, తక్షణ చర్యల ప్రణాళికలను సమీక్షించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవిందర్, ఎర్దండి, కోరుట్ల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, గ్రామీణ జలవనరుల, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు విభాగాల అధికారులు ఉన్నారు.

# తీజ్ ఉత్సవాల సందడి



**నేటి సాక్షి హనుమకొండ, ఆగస్టు 14 :** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో సెకండ్ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు మూడవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో, సాంప్రదాయ వేషధారణలతో జరుపుకునే ఈ బంజారా పవిత్ర పండుగ ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ వాట్ నినాదంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గోర్ బంజారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించింది. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్, ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్, నునావత్ జవహర్ లాల్, మూడవత్ రామచంద్రు నాయక్, గుగులోతు హనుమంతు, భూక్య మోహన్ నాయక్, మాలోతు పులిరాజు, గుగులోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బానోత్ హరిలాల్, రాందాస్, పాన్య నాయక్, రమేష్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, బాలు నాయక్, రవినాథ్, జాట్ మాల్ నాయక్, పతాన్ నాయక్, తారాచంద్, హరి సింగ్ నాయక్, శివాని, స్వాతిక, సబిత, సంగీత, సరిత, వసంత, మహేశ్వరి, మనస్విని, ప్రశాంతి, తరుణి, వైష్ణవి, హారిక, బిందు ప్రియా, కావ్య, అలేఖ్య, దీప్తి, శార్వాణి, సాయి ప్రియ, మేఘన, వెన్నెల, అనూష తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ప్రజలందరూ సాయంత్రం 6 గంటల నుండి జరిగే కార్యక్రమాలకు పెద్దఎత్తున హాజరై తొమ్మిది రోజులపాటు జరిగే తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా చెన్న విశ్వనాథం



**నేటి సాక కోరుట్ల టౌన్ :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) జగిత్యాల జిల్లా కార్యదర్శిగా చెన్న విశ్వనాథం, జాయింట్ సెక్రటరీగా ఇరుగురాల భూమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోరుట్ల పట్టణ కేంద్రంలోని స్థానిక సి. ప్రభాకర్ భవన్‌లో జరిగిన ఎన్నికల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు 9 మంది, కౌన్సిల్ సభ్యులు 21 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గం ఇదే కార్యదర్శి వర్గ సభ్యులుగా వెన్న సురేష్, ఎండి. ముఖ్రం, సుతారి రాములు, హనుమంత్, ఎన్నం రాధా, కోక్కుల శాంత, ఎండి. అక్రమ్ మాలిక్ ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులుగా కిరణ్, ఎస్. ప్రవీణ్, ఎండి. ఉస్మాన్, వెన్న మహేష్, దుద్దేల మల్లేశ్, ఎద్దండీ భూమయ్య తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సరళా సాగర్ ప్రాజెక్టును సందర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనపురం మండల కేంద్రం శంకరంపేట గ్రామ పరిధిలోని సరళా సాగర్ ప్రాజెక్టు గేట్లు ఆటోమేటిక్ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడంతో గురువారం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సందర్శించారు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడం వల్ల పర్యాటకులు వస్తున్న సందర్భంగా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాల భారిన పడే అవకాశం ఉండడం వల్ల బందోబస్తు నిర్వహించాలని సూచించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... సకాలంలో వర్షాలు కురిసి నియోజకవర్గంలో ప్రధాన జలాశయాలైన కోయిల్ సాగర్, సరళాసాగర్ నిండడం, నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెరువులు, కుంటలు అలుగు పరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనపై భగవంతుడి ఆశీర్వాదం ఉండడం వల్ల సకాలంలో వర్షాలు కురవడం, ప్రాజెక్టులు నిండడంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో- ఓట్ చోర్ గద్దే చోడ్

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో.కొవ్వొత్తుల ర్యాలీ



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రం లో ఓట్ చోర్ గద్దే చోడ్ అనే నినాదంతో బిజెఆర్ చౌరస్తా దగ్గర కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి హటావో దేష్ కు బచావో బీహార్ రాష్ట్రంలో బిజెపి 25 ఎంపీల 15000 నుంచి 20వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన బిజెపి ఎంపీలపై కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ అధ్యక్షనా బీహార్ రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై రాష్ట్రపతిని కలవడానికి వెళ్తే బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ఎంపీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పేపర్ల నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్కు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పి మల్లేష్, చిగుర్లపల్లి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, చే వెంకటరెడ్డి, చాపల శ్రీనివాస్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను పరిశీలించిన..

జిల్లా పంచాయతీ అధికారి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 14:** కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామ పంచాయతీను గురువారం డిపిఓ ఆశలత , డిఎల్పిఓ రాంబాబు , ఎంపీడీవో రామచంద్ర రావులతో కలిసి సందర్శించారు.. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు , శానిటేషన్ పనులను పరిశీలించారు.. అనంతరం నరసింహుల గూడెం నుంచి పాలేరుకు వెళ్ళే రోడ్లను పరిశీలించిన డిపిఓ ఆశలత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రజలకు వరదలపై అవగాహన కల్పించాలని, వరద ఉధృతి ఉన్న సమయంలో వాగులు దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.. అలాగే పాలేరు రిజర్వాయర్ ను , కూసుమంచి గంగమ్మ తల్లి చెరువు అలుగు ను సందర్శించారు.. పాలేరు పంచాయతీ కార్యదర్శి హరీష్ ,నరసింహుల గూడెం పంచాయతీ కార్యదర్శి పాషా ఉన్నారు..

# బైక్ ర్యాలీ విజయవంతం



**నేటి సాక్షి,చేర్యాల :** చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధనకోసం , గురువారం రోజున చేర్యాల మండలంలో (జేఏసీ )అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ ముస్త్యాల గ్రామములో ప్రారంభం జరిగింది. ముస్త్యాల,విరన్నపేట, చుంచునకోట, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపూరి, శబాషుగూడెం గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు పంచడం జరిగింది, బైక్ ర్యాలీలో టిఆర్ఎస్ బిజెపి సిపిఎం టిడిపి ఎమ్మార్పీఎస్ వివిధ ప్రజా సంఘాలుపాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

# జాతీయ భావం కోసం.. హర్ ఘర్ తిరంగా



**నేటి సాక్షి కోరుట్ల టౌన్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జాతీయ భావన రగిలించేలా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా, ప్రతి హృదయంలో జాతీయత ఉప్పొంగేలా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తమ నివాస ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని "భారత్ మాతా కీ జై", "వందే మాతరం" నినాదాలతో దేశభక్తి జ్వాలను రగిలించారు. కార్యక్రమం అనంతరం సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ, "జాతీయ పతాకం కేవలం ఓ వస్త్రం కాదు, ఇది మన దేశ గౌరవం, త్యాగం, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక" అని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 14:** రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో తిరుమలాయ-పాలెం మండల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ప్రజలను కోరారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, అలుగులు దాటవద్దని, నీటిలోకి దిగవద్దని, వరద ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో చేపల వేటకు వెళ్ళవద్దని శివరామకృష్ణ కోరారు. అత్యవసర సమయాల్లో 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందా లన్నారు. ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసు కోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోవొద్దని కోరారు. శిధిలావస్థలో ఉన్న నివాసాలలో ఉండకూడదనీ ఒక ప్రకటనలో శివ రామకృష్ణ మండల ప్రజలను కోరారు.

# జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరసన




- ఓట్ల చోరీపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ నినాదాలు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)తోపాటు దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, ఓట్ల చోరీ పై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరుబాట చేపట్టింది. అందులో భాగంగా నేడు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల కవాతు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను నిర్ణయిస్తారని, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఓట్ల వ్యవస్థను ఎన్నికల సంఘం సహకారంతో బిజెపి కలుషితం చేసిందని ఆరోపించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాల రాసిందని, 2024 లోక్ సభ ఎన్నికల్లో మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, హర్యాణా అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అన్నారు. ఆరు నెలలుగా రాహుల్ గాంధీ గారు తన టీం తో గ్రౌండ్ వర్క్ చేసి ఎన్నికల సంఘం అవకతవకలను బయటపెట్టి, ఎన్నికల సంఘం తీరును, ఓటర్ లిస్టు అక్రమాలపై లోక్సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే, ఎన్నికల సంఘం సమాధానం ఇవ్వకుండా, వెబ్ సైట్లను క్లోజ్ చేసి, రాహుల్ గాంధీ గారిపై ఎదురు దాడి చేయడం సరైనది కాదని ఎన్నికల సంఘం తీరుపై మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ 2014 ఎన్నికల తర్వాత బిజెపి పార్టీ జేబు సంస్థగా మారిందని, ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీ గారు కోరిన విధంగా డిజిటల్ ఓటర్ జాబితాను అందించడానికి ఎన్నికల సంఘం ఎందుకు భయపడుతుందని,సీసీటీవీ ఫుటేజ్ ఇవ్వకుండా ఎన్నికల సంఘం అకస్మాత్తుగా నియమాలను ఎందుకు మార్చిందని సూటిగా ఎన్నికల సంఘాన్ని నిలదీశారు.

# సీసీ కెమెరా'ను దొంగిలించిందెవరు.!?

- కోరుట్లలో మళ్లీ హీటెక్కిన ఆస్తి వివాదం.?
- పోలీసులనాశ్రయించిన బాధితులు



**నేటి సాక్షి కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఇదొక అరుదైన చోరీ ఉదంతం.! తమకు సంబంధించిన వస్తువులను ఎవరైనా దొంగలు ఎత్తుకుపోతే వారిని గుర్తించడానికో..లేదా..ఇంకెవరైనా శత్రువులు-గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేస్తేనో..హత్య చేయడానికి వచ్చేవారిని గుర్తించడానికి ఇటీవల చాలా మంది ఔత్సాహికులు 'సిసి కెమెరా'లను బిగించుకుంటున్నారు. అది కూడా స్పష్టమైనా క్లారిటీ వీడియోల కోసం ఖర్చుకు వెనకాడకుండా అధునాతన టెక్నాలజీని వాడుతున్నారు.! అదేంటో 'అలాంటి దొంగలనో- దుండగులనో' పట్టుకోవాలని బిగించిన 'సిసి కెమెరా'ను గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో చోరీ చేశారని గురువారం కోరుట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది.

## ఇంతకూ ఏం జరిగి ఉంటుందంటే.?

కోరుట్ల పట్టణంలో 'ఆర్డీఓ-కార్యాలయం' దగ్గర ఓ ఇద్దరి మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న 'ఆస్తి వివాదం' తాజాగా మరింత ముదిరింది.? ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న ప్రధాన రహదారి ప్రాంతంలోని సర్వే నంబర్ 1375లో భూమి యజమాని తోట.గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శీలం వేణుగోపాల్పై గురువారం పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. 2012 డిసెంబర్ 12న రిజిస్ట్రేషన్ నంబర్ 4608/2012 ప్రకారం ఈ భూమిని కొనుగోలు చేసి, కంపౌండ్ గోడ నిర్మించుకున్న తోట.గంగాధర్, ఆ ప్రాంగణంలోని కొంత భాగాన్ని ఎం.ఏ. నయీం, ఎం.డి. జాకీర్ అనే అద్దెదారులకు 10 ఏళ్ల క్రితం కూలర్ల తయారీ కేంద్రానికి లీజుకు ఇచ్చారు. అయితే ఈ ఆస్తిపై వేణుగోపాల్తో కొనసాగుతున్న సివిల్ కేసులో, మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఇటీవల ఇచ్చిన తీర్పులో తోట.గంగాధర్ స్వాధీనం కొనసాగుతుందని స్పష్టంగా పేర్కొంటూ, ముందుగా ఉన్న స్టేటస్ క్వో ఆదేశాలను రద్దు చేశారు.

## అతనిపైనే అనుమానం.?

పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తోట.గంగాధర్ వివరించిన దాని ప్రకారం..ఆగస్టు 13న శీలం.వేణుగోపాల్ నుంచి తరచూ వస్తున్న బెదిరింపుల కారణంగా, తన ఆస్తి రక్షణ కోసం వైఫై ఐపీ బులెట్ సీసీ కెమెరా (మోడల్ CP-Plus అమర్చించారని చెప్పారు. సిమ్ నంబర్ 8519834116, 64 జీబీ మెమరీ కార్డ్తో ఏర్పాటు చేసిన ఈ కెమెరాను, టెక్నీషియన్ గాజెంగి.నవీన్ సహాయంతో, అన్నం యాదగిరి ఏర్పాటు చేశారు. అయితే ఇన్స్టలేషన్ జరిగిన కొద్దిసేపటికే, వేణుగోపాల్ స్వయంగా ఫోన్ చేసి టెక్నీషియన్ను బెదిరిస్తూ, కెమెరాను తొలగించాలని ఆదేశించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తరువాతి రోజు, ఆగస్టు 14న ఉదయం సుమారు 9.30 గంటలకు అద్దెదారు సల్మాన్ నుంచి సీసీ కెమెరా కనిపించడం లేదని సమాచారం అందడంతో, తోట .గంగాధర్ ఆ ప్రాంగణానికి వెళ్లి పరిశీలించగా, రాత్రి వేళ వేణుగోపాల్ లేదా అతని అనుచరులు అక్రమంగా ఆ స్థలంలోకి ప్రవేశించి, కెమెరా, సిమ్ కార్డు, మెమరీ కార్డు సహా మొత్తం పరికరాన్ని దొంగిలించినట్లు తెలిసిందని చెప్పారు. ఈ ఘటన వల్ల దాదాపు రూ.6 వేల ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటనతో కోరుట్లలో ఆస్తి వివాదం మళ్లీ 'రాజకీయ చర్చ'లకు దారి తీసింది. వేణుగోపాల్ మరియు తోట.గంగాధర్ మధ్య కొనసాగుతున్న ఈ ఘర్షణ, న్యాయపరమైన తీర్పులు వచ్చినా.. మైదానంలో తలపడుకుంటుండటం, స్థానికంగా ఉత్కంఠ రేపుతోంది. ఈ కేసులో పోలీసులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారన్న దానిపై పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# గుండె పోటుతో జవహర్ నవోదయ పీఈటీ మృతి

**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 14 :**కాగజ్నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో గత నాలుగేళ్లుగా పీఈటీగా విధులు నిర్వహిస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బలియా జిల్లాకు చెందిన ప్రదీప్ భారతి (31) గురువారం రోజు హఠాత్తుగా గుండె పోటుతో మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్లోని విజయనగరం జవహర్ నవోదయ విద్యాలయంలో జూలై 27 నుండి ఆగస్టు 28 వరకు హ్యాండ్బాల్ నేషనల్ లెవెల్ గేమ్స్ జరుగుతున్నాయి. ఈ పోటీలకు కోచ్గా ప్రదీప్ భారతి కాగజ్నగర్ నుండి విజయనగరానికి వెళ్ళారు. అయితే గురువారం మధ్యాహ్నం భోజనం అనంతరం ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలారు. వెంటనే వైద్య సహాయం అందించినప్పటికీ, గుండె పోటుతో మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషాద వార్త తెలిసిన కాగజ్నగర్ జవహర్ నవోదయ విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది తక్షణమే విజయనగరానికి బయలుదేరారు. ప్రదీప్ భారతి రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. జవహర్ నవోదయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రదీప్ భారతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థుల క్రీడా అభివృద్ధికి ప్రదీప్ భారతి చేసిన కృషిని వారు గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాలను జయప్రదం చేయండి



**నేటి సాక్షి,వేమనపల్లి :** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల ముగింపు సభ జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఎజిఎస్)జిల్లా ఉపాధ్యక్షురాలు మర్మల మల్లీశ్వరి అన్నారు. గురువారం బుయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముగింపు సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వీరితో మర్మల నాగమల్లు,ఆర్ష లక్ష్మి,లోల్క జయ,మర్మలు కమల,బుచ్చయ్య పాల్గొన్నారు.





## లియాండర్ పేస్ తండ్రి కన్నుమూత

హాకీ దిగ్గజం, ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) కన్నుమూశారు. ఆగస్టు 12న తీవ్ర అనారోగ్యంతో కోల్‌కతా లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందు తూ తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్టు సమాచారం. 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో వేస్ పేస్ సభ్యుడిగా ఉన్నారు. కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్‌లో అద్భుత విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తుదిశ్వాస విడిచిన వేస్ పేస్? 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న భారత హాకీ సభ్యుడు. వెస్?కు గత ఏప్రిల్‌లో 80 ఏళ్లు నిండాయి. మాజీ హాకీ దిగ్గజాన్ని కోల్పోవడంతో క్రీడా ప్రపంచం విచారంలో మునిగిపోయింది. హాకీతో పాటు, అతను క్రికెట్, ఫుట్‌బాల్ , రగ్బీ కూడా ఆడాడు. అద్భుతమైన క్రీడా వృత్తికి అతీతంగా మార్గదర్శకుల్లో ఒకరిగా వెస్‌ను అభిమానులు గుర్తుంచుకుంటారు. గోవాలో జన్మించినప్పటికీ, ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం కోల్‌కతాలో గడిపాడు. తన క్రీడా జీవితం తర్వాత అతడు స్పోర్ట్స్ మెడిసిన్ చదివాడు. అతడు స్పోర్ట్స్? అడ్మిన్?స్ట్రేషన్?లో కూడా పనిచేశాడు. అతడి ముఖ్యమైన సేవలలో ఒకటి డోపింగ్ నిరోధక అధికారిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి లో ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ డేవిస్ కప్ జట్టుతో కూడా అతడు పనిచేశాడు. 1996-2002 వరకు రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. ఏథెన్స్ 2004 ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టుకు జట్టు వైద్యుడిగా కూడా పనిచేశాడు. ముఖ్యంగా, వెస్ కుమారుడు లియాండర్ కూడా 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. "నిజమైన క్రీడా దిగ్గజం డాక్టర్ వెస్ పేస్ మరణించారు. మైదానంలో, వెలుపల ఆయన సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్ కాంస్య విజేత జట్టు సభ్యుడిగా, ఆయన భారతదేశం గర్వపడేలా చేశారు. ఆయన వారసత్వం ఎప్పటికీ నిలిచి ఉంటుంది" అంటూ హాకీ ఇండియా రాసుకొచ్చింది.

## చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ: ఏబీ డివీలియర్స్

సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సూపర్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా వేదికగా మరారా క్రికెట్ గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టుతో జరుగుతున్న రెండో టీ20లో ఈ సఫారీ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే తన కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి ఔరా అనిపించాడు. బ్యాటింగ్‌కు దిగిన మొదటి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన.. బ్రెవిస్ ఆ తర్వాత ఆడిన తక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో చెలరేగి 125 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ సెంచరీ తో తాను ఒక స్టార్ బ్యాటర్ అని నిరూపించుకుంటూ డెవాల్డ్ బ్రెవిస్. అయితే ఈ సఫారీ కుర్రోడు బ్యాటింగ్ కు ఫిదా అయిన దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశాడు. ఈ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపిస్తూనే ఇతడిని ఐపీఎల్ వేలంలో వదిలేసిన జట్లకు చురకలు అంటించాడు. కాంట్రాక్ట్ ను వదులుకున్న 9 ఐపీఎల్ జట్టు వారి దురదృష్టకరమని అన్నాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చాలా లక్కీ అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వేలంలో డివాల్డ్ బ్రెవిస్ ని తీసుకోవడానికి ఐపీఎల్ లోని ఇతర జట్టుకు కూడా అవకాశం వచ్చిందని డివిలియర్స్ అన్నాడు. కానీ అతనిపై ఎవరు ఆసక్తి చూపకపోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని వేలంలో కొనుగోలు చేసింది. అయితే అతను ఐపీఎల్ లో పెద్ద మాస్టర్ అయ్యే అవకాశం ఉందని ఏబీ డివిలియర్స్ తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ గత 18వ ఎడిషన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దారుణంగా విఫలమైంది. అయితే ఆ జట్టులో బ్రెవిస్ ఒక వరంలా దొరికాడు. జూనియర్ ఎబి డివిలర్స్ గా అతనికి పేరు ఉంది. మెగా ఆక్షన్ లో ఒక్క జట్టు కూడా తనపై ఆసక్తి చూపలేదు. కానీ ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో బ్రెవిస్ ను చెన్నై తీసుకొని పెద్ద జాక్పాట్ కొట్టేసింది. ఆ సీఎస్కే జట్టులో చేరినప్పటి నుంచి ఈ దక్షిణ ఆఫ్రికా యువ క్రికెటర్ చెలరేగి ఆడడం మొదలెట్టాడు. అదే ఫామ్‌ను ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లోనూ కొనసాగిస్తున్నాడు బ్రెవిస్.



# వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?


ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.




పేలవమైన ప్రదర్శన తర్వాత, BCCI అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం.

## మా టీం స్వార్థంతోనే ఆడుతుంది

### పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్



వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన మూడో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘోర పరాజయం పాలైంది. 200 పరుగులకు పైగా భారీ తేడాతో ఓటమిని చవిచూడటంతో, మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఈ ఓటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జట్టులో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. వెస్టిండీస్‌తో పేలవమైన ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ జట్టుపై అక్తర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మా కాలంలో మేమంతా ఒక జట్టుగా ఆడేవాళ్లం. దేశం కోసం గెలవడానికి ప్రయత్నించేవాళ్లం. ఒకరిపై ఆధారపడకుండా అందరూ తమ వంతు కృషి చేసేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ఆటగాళ్లు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆడుతున్నారు. వారి సగటును పెంచుకోవడానికి మాత్రమే చూస్తున్నారు" అని అక్తర్ ఘాటుగా విమర్శించారు. "మీరు దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే తపన చూపించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. పరిస్థితులకు అనుగుణంగా ఆడడం నేర్చుకోవాలి. బంతి బాగా కదులుతున్నప్పుడు జాగ్రత్తగా ఆడాలి. మీరు వచ్చి ఆడే పిచ్ అది కాదు. ఆ పిచ్‌ను మీరు ఎక్కడికీ తీసుకెళ్లలేరు" అంటూ పాక్ బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరును ఎత్తిచూపారు. ఈ మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే అవుట్ అయ్యారు. దీంతో పాకిస్తాన్ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను పాకిస్తాన్ గెలుచుకోవడం గమనార్హం.

## ఆసియా కప్ 2025కు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్!



ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఒక నెల కంటే తక్కువ సమయం ఉంది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. దీనికి ప్రధాన కారణం.. టీమ్ కెప్టెన్సీపై ఇంకా స్పష్టత లేకపోవడం. సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సరిగ్గా లేకపోవడంతో, కెప్టెన్ ఎవరు అవుతారనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సస్పెన్స్‌కు ఇప్పుడు తెర పడింది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని, శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నమెంట్‌లో చోటు దక్కడం కష్టమేనని నివేదికలు చెబుతున్నాయి. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడనడంలో సందేహం లేదు, కానీ టీ20 కెప్టెన్సీ మాత్రం 2026 టీ20 ప్రపంచ కప్ తర్వాతే అతనికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం అందిన నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇప్పటికే అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. త్వరలోనే అతని ఫిట్‌నెస్ గురించి అధికారిక ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని దాదాపుగా ఖరారైంది. మీడియా నివేదికల ప్రకారం, ఆగస్టు 19 లేదా 20న బీసీసీఐ ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించనుంది. టీ20 ఫార్మాట్‌లో భారత్ గత ఏడాది కాలంగా ఒక నిర్దిష్ట జట్టుతో ఆడుతోంది. ఆ జట్టులోని ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కాబట్టి, ఆసియా కప్‌లో కూడా మేనేజ్‌మెంట్ అదే జట్టుపై నమ్మకం ఉంచే అవకాశం ఉంది. దీంతో శుభ్‌మన్ గిల్‌కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కడం కష్టమేనని తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లను టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉంచే అవకాశం ఉంది.

## గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!

భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లిన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...










# మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..?

బాలీవుడ్, టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ కి ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. తెలుగులో సీతారామం హిట్ తో అదరగొట్టిన అమ్మడు హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో నటించింది. ప్రస్తుతం డెకాయిట్ సినిమా చేస్తుంది మృణాల్. ఓ పక్క బాలీవుడ్ లో స్టార్ క్రేజ్ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈమధ్యనే సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్.

ఐతే ఈ సినిమా ఆశించిన రేంజ్ లో ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ తెచ్చుకోలేదు. ఇది చాలదు అన్నట్టుగా మృణాల్ ఠాకూర్ ఓల్డ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆమె కుంకుమ భాగ్య సీరియల్ టైం లో తన కో యాక్టర్ అర్జిత్ తనేజాతో మృణాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అతను ఫిజల్లీ ఫిట్ కాబట్టి బిపాసా బసు అంటే ఇష్టమని అంటాడు. ఐతే వెళ్లి ఆమెనే పెళ్లి చేసుకో.. ఆమె కన్నా నేనే బాగుంటా అన్న విధంగా మృణాల్ ఠాకూర్ మాట్లాడింది. ఐతే అది ఆ సీరియల్ టైం లో ఏదో క్యాజువల్ గా ఆమె అన్నది. దానికి అప్పటి వీడియోని ఇప్పుడు ట్రెండ్ చేస్తూ మృణాల్ మీద ఎటాక్ చేస్తున్నారు నెటిజెన్లు. సౌత్ లో కాస్త క్రేజ్ రాగానే ఆమె సీనియర్స్ కి రెస్పెక్ట్ ఇవ్వట్లేదని అంటున్నారు. ఐతే ఈ విషయంలో మృణాల్ ఠాకూర్ ఎలా స్పందించినా కూడా విషయం పెద్దదిగా మారే ఛాన్స్ ఉంటుంది. మృణాల్ టాలీవుడ్ ఆఫర్లు.. అసలే కెరీర్ లో ఫ్లాపులతో కన్ ఫ్యూజన్ లో ఉన్న మృణాల్ కి మళ్లీ ఈ కొత్త హెడేక్ వచ్చి పడింది. మృణాల్ ఎప్పుడో కెరీర్ స్టార్టింగ్ లో చేసిన కామెంట్స్ ని ఇప్పుడు వైరల్ చేస్తూ ఆమెను టార్గెట్ చేస్తున్నారు బిపాసా ఫ్యాన్స్. ఐతే ఈ మొత్తం విషయం చూస్తుంటే మృణాల్ బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పడంలో సందేహం లేదు. తెలుగులో డెకాయిట్ తప్ప మరో సినిమా లేదు. కాస్త కూస్తో క్రేజ్ ఉన్న టాలీవుడ్ లోనే అమ్మడికి పెద్దగా ఆఫర్లు రావట్లేదు. బాలీవుడ్ లో అమ్మడు చేస్తున్న సినిమాలేవి ఆకట్టుకోవట్లేదు. అందుకే తనకు పాపులారిటీ ఉన్న తెలుగులోనే ప్రయత్నాలు చేయాలని చూస్తుంది అమ్మడు. తెలుగులో మరో హిట్ పడితే మాత్రం మృణాల్ ఠాకూర్ మళ్లీ ఇక్కడ హడావిడి చేసే ఛాన్స్ ఉంటుంది.

## పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది
## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# ఇద్దరు హీరోల వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్




ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంచైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అడ్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్ధంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్ధంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్స్‌లు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అడ్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బడోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ...రజనీకాంత్

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున.. కథ కన్నా..కథనంతో సాగించిన తీరు అద్భుతం

రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమీర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లిగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిథులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృథా అయి-ుపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్ధంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు



వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉ(ర్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమీర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
15 ఆగస్టు 2025



# ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించండి



## కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని రామచంద్ర పుష్కరిణీ, పట్నూలు వీధి, గిరిపురం, జ్యోతి థియేటర్ కూడలి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, ప్రజా పిర్యాదులను కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పరిశీలించారు. అలాగే ఎస్వీయూ తారకరామ స్టేడియం లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసహన వ్యక్తం చేశారు. మీ ఇంటికి చెత్త వాహనం ఈ సమయంలో వస్తోంది, నీరు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి, వ్యాపార సముదాయాల నుండి ఒక ప్రణాళిక ప్రకారం తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. వాహనాలు ఒకే సమయంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేలా చూడాలని అన్నారు. పట్నూల్ వీధి లోని మార్కెట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పట్నూల్ వీధిలో జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణం త్వరగా పూర్తి చేసి, వ్యర్థాలు తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్వీయూ క్రీడామైదానంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు అన్ని పక్కాగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధు, మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఆకట్టుకుంటున్న.. జలపాతాలు

## మంత్ర ముగ్ధులవుతున్న పర్యాటకులు

- ఉమామహేశ్వరంలో ఆకట్టుకుంటున్న జలపాతాలు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని శ్రీశైల క్షేత్రానికి ఉత్తర ద్వారంగా పేరుగాంచిన శ్రీ ఉమామహేశ్వరంలో జలపాతాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దైవ దర్శనానికి వచ్చిన భక్తులను ఈ దృశ్యం చూసి మైమరిచిపోతున్నారు. ఎత్తైన కొండలపై నుంచి జాలు వారే జలపాతాలను చూసి భక్తులు ఎంతో సంబర పడుతున్నారు. ఈ కమనీయ దృశ్యాన్ని చూసి మైమరచి పోతున్నారు. చుట్టూ ఎత్తైన పచ్చని గుట్టలు.. చల్లని గాలి.. ఆధ్యాత్మిక వాతావరణం పర్యాటకులను ఒక్కసారిగా కట్టి పడేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఉమామహేశ్వరం లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎత్తైన కొండల పైనుంచి జలపాతాలు కిందికి దూకుతున్నాయి. దీంతో చాలామంది ఈ జలపాతాలను చూడడానికి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. శ్రీ శైలానికి వెళ్లే భక్తులందరూ ఈ దృశ్యం చూడడానికి వస్తున్నారు. ఈ సందర్భంగా కొండలపైన ఉన్న రాళ్లు కిందికి పడే అవకాశం ఉంది కాబట్టి భక్తులు



అటువైపు వెళ్ళకూడదని దేవస్థానం అధికారులు భక్తులను హెచ్చరిస్తున్నారు.

# పెద్దవాగు ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెల కాపరులు

- దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- సురక్షితంగా బయటపడ్డ 9 మంది గొర్ల కాపర్లు, 972 గొర్లు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ మండలం పోల్కంపల్లి వద్ద బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పెద్దవాగు ప్రవాహంలో చిక్కుకున్న 9 మంది గొర్రెల కాపరులు మరియు దాదాపు 1000 పైచిలుకు గొర్రెలను గురువారం రెస్క్యూ సిబ్బంది కష్టపడి కాపాడారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యవేక్షణలో వారు చిక్కుకున్న గొర్ల కాపర్లు, గొర్రెలను రక్షించగలిగారు. మూసాపేట్ మండలం పోల్కంపల్లి వద్ద కురిసిన భారీ వర్షాలకు పెద్దవాగు ప్రవాహంలో గొర్ల కాపరులు, గొర్లు చిక్కుకున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికు ఆ గ్రామస్తులు సమాచారం అందించారు. అట్టి సమాచారం మేరకు ఎమ్మెల్యే జియంఆర్ హుటా హుటిన వెంటనే పోలీసు, రెవెన్యూ యంత్రాంగానికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికార యంత్రాంగం గురువారం



తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్, తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందంగా ఏర్పడి సహాయక చర్యలు మొదలుపెట్టి 9 మంది గొర్రెల కాపరులను వారితోపాటు 972 గొర్రెలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఈ సందర్భంగా దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జియంఆర్, పోలీస్ రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ యంత్రాంగానికి గ్రామస్తులు, గొర్రెల కాపర్లు ధన్యవాదాలు తెలియజేశారు.

# నిండుకుండలా పాలమూరు జిల్లా ప్రాజెక్టులు



- కరుణించిన వరుణుడు
- ఆనందంలో అన్నదాతలు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. వం-ణుడు కరుణించడంతో నీటితో ఆయా ప్రాజెక్టులు కలకళలాడుతున్నాయి. దీంతో ఆయా ప్రాజెక్టుల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మదనాపురం మండలం సరళా సాగర్ ప్రాజెక్టు, దేవరకద్ర మండలం భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయి. పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో ఆటోమేటిక్ సరళ సాగర్ సైఫన్లు ఓపెన్ అయ్యాయి. అలాగే కోయిల్ సాగర్ ప్రాజెక్టు రెండు గేట్లను ఒక్కొక్కటి ఫీట్ చొప్పున తెరిచి నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. వరణుడు కరుణించడంతో ఇక హాయిగా సేద్యం పనులు చేసుకోవచ్చని ఆయా ప్రాజెక్టుల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ప్రాజెక్టుల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో వాటిని చూడడానికి వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో పర్యాటకులతో ఆయా ప్రాజెక్టులు సందడిగా కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా జూరాల ప్రాజెక్టు కు పెద్ద ఎత్తున వరద నీరు రావడం ప్రారంభం కావడంతో గత కొన్ని రోజులుగా ప్రాజెక్టు గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్న విషయం విధితమే. అలాగే రామన్ పాడు ప్రాజెక్టులో కూడా పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో ఆ ప్రాజెక్టు గేట్లను కూడా అధికారులు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టులు ఏడాది వర్షాకాలం సందర్భంగా నీటితో సమృద్ధిగా కనిపిస్తున్నాయి.

# నేడు వాసవి మాత పల్లకి సేవ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కొలువుదిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేవాలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శ్రావణమాసం 4 వ శుక్రవారం 5 వ టీం శ్రీ అల్లంపల్లి ఉమా టీం ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు వారి టీం ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. 7:30గంటలకు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. రాత్రి 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం జరగనుంది. రాత్రి 9 గంటలకు తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. తదుపరి అల్లంపల్లి ఉమా వారి టీం ఆధ్వర్యంలో అల్పాహారం టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. కావున పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో పాలుపంచుకోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుల కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాల గుద్దేటి మంజుల రాణి,జిల్లా విశ్వహిందూ పరిషత్ (మాజీ )అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం నాయకుడు దోమ హరికాంత్ లు కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## దేవరకద్ర మండల మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్ద వాగు నదీ పరివాహక ప్రాంత ప్రజలు రైతుల అప్రమత్తంగా ఉండాలని దేవరకద్ర మండలం మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్ గురువారం అన్నారు. వాగు సమీప ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతులు, పశు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గే వరకు సురక్షిత ప్రాంతంలో ఉండాలన్నారు. అత్యవసరమైతేనే బయటికి రావాలని దేవరకద్ర మండలం మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్ కోరారు.


# బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదనాపురం మండలం నరసింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బిట్లు శ్రీనివాసులు యాదవ్ గురువారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వాగతం పలికారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సిద్దార్థ్ యాదవ్ నీరోశా వివాహ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సాన కొమురియా భైరం రవి జలిగామ నరేష్ మార్కెట్ డైరెక్టర్ శివయ్య మరియు తదితరులు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..


# తపోవన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమని వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మండలం డోకూరు  తపోవన్ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ముందస్తుగా గోకులాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలలో చిన్నారులు కృష్ణ, రాధ మరియు గోపిక వేషధారణల తో అలరించడం జరిగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఉట్లు కొట్టే కార్యక్రమం కూడా చిన్నారులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య,  నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డగా కాటేదాన్ ఇండస్ట్రీ

## 111 జీవో బేకాతర్ చేస్తూ అక్రమ నిర్మాణాలు

## అక్రమ నిర్మాణాలపై పెట్టిన చర్యలు చేపట్టాలి



**నేటి సాక్షి రాజేంద్రనగర్ :** అక్రమ నిర్మాణాలకు అడ్డగా కాటేదాన్ ఇండస్ట్రీ ఏర్పడిందని 111 జీవో బేకాతర్ చేస్తూ అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయంగా ఉందా అనే స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వచ్చిన వారికి అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పుకుంటూ  అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులు  నిర్మిస్తున్నారని అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న పేట ఎమ్మెల్యే

## కల్యాణ లక్ష్మీ చెక్కులు అందజేత



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 14 :** పేట నియోజకవర్గంలోని ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో వారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ దగ్గర వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు  పాఠశాల విద్యార్థులు పేట ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని, ఈ కార్యక్రమంలో తన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోయిలకొండ మండలంలోని కళ్యాణ లక్ష్మీ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అందజేశారు..మండలానికి సంబంధించి 30 చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 3 నెలలకు ఒకసారి ఇచ్చేవారు. అలా కాకుండా ఈ ప్రజా ప్రభుత్వంలో  ఎప్పటికపుడు లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా ఎన్ని ఉన్నా అప్పటికప్పుడు చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.. కోయిలకొండ మండల కాంగ్రెస్  నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధల మధ్య వెలిగిన..'మానవత్వపు దీపం'.!!

- నిరుపేద మహిళలకు వీలైనంత చేయూత నివ్వండి
- మార్గదర్శులుగా నిలిచిన 'జర్నలిస్టు మిత్రులు'





**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య) :**'ప్రార్థించే పెదవులకన్నా..సాయం చేసే చేతులు మిన్న' అని అంటారు. అలాంటి చక్కని నానుడిని నిజం చేసేందుకు 'నిజమైన దాతలు' ముందుకొస్తే ఓ 'నిర్భాగ్య కుటుంబానికి' బాసటగా నిలిచినట్టు అవుతుంది.! ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న నిరుపేద మహిళ కోరుట్ల పట్టణంలోని రహీంపుర ప్రాంతానికి చెందిన 'హజేరా సుల్తానా' అనే ఓ నిరుపేద మహిళ, ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్‌తో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కుటుంబ పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉండటంతో వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది. ప్రాణాలను కాపాడుకోవడానికి అత్యవసరంగా ఆర్థిక సాయం అవసరమై, ఆమె కుటుంబం మనసున్నవారి సహాయానికి ఎదురు చూస్తోంది.!

## ఆ మానవత్వపు దీపాలు వీరే.!

కోరుట్లకు చెందిన మానవత్వం చాటిన ముగ్గురు 'జర్నలిస్టు మిత్రులు' మీకు మేమున్నామనిఈ కష్టసమయంలో హజేరా సుల్తానా కుటుంబానికి అండగా నిలుస్తూ, రహీంపురాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, సమద్ కిరాణం యజమాని అబ్దుల్ హమీద్ కలిసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వెంటనే వారు తాము ఉత్తుత్తి వాగ్దానులం కాదని..ఆపదలో అందుబాటులో ఉంటామని నిరూపిస్తూ..ఒక రూ. 15,000 ఆర్థిక సహాయం అందించారు. శభాష్ భాయియ్యో..అంటూ నలుగురిచే కొనియాడబడుతున్నారు. ఈ మొత్తం బాధిత మహిళ భర్త మహమ్మద్ బషీర్‌ఉద్దీన్ చేతికి స్వయంగా అందజేశారు. ఈ మానవతా చర్య పట్టణ ప్రజల్లో విశేష స్పందన రేపింది.

## సమాజానికి స్ఫూర్తినిచ్చిన దాతృత్వం

"మన చుట్టూ ఎవరో బాధలో ఉన్నారని తెలిసి, వారు అడగక ముందే చేయూత ఇవ్వడం ం ఇదే నిజమైన మానవతా ధర్మం" అని పలువురు రహీంపుర ప్రాంతవాసులు అభిప్రాయపడ్డారు. సహాయం మన కుటుంబానికి, పిల్లలకు దేవుని దయను తెస్తుందని, ఇది సమాజంలో సానుభూతి సంస్కృతిని పెంచుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్, అహ్మద్ అబ్దుల్ హఫీజ్, అఫ్సర్, మహమ్మద్ హసీబ్, మొహమ్మద్ ఖిజార్ మున్నియాత్, మహమ్మద్ మజ్, మహమ్మద్ జునేద్, ఖురేషి పాషా తదితరులు పాల్గొన్నారు.

## మరింత సహాయం కోసం విజ్ఞప్తి

ప్రస్తుతం హజేరా సుల్తానా వైద్య చికిత్స కోసం ఇంకా భారీ ఖర్చు అవసరం ఉంది. ఈ సందర్భంలో సద్భావన గల వ్యక్తులు, దాతలు ముందుకు వచ్చి చేయూత అందించ వలసిందిగా కుటుంబసభ్యులు కోరుతున్నారు. PhonePe ద్వారా సహాయం పంపవచ్చు: Hajera Sultana / Mohammed Basheeruddin: 8374468324 Father - Mohammed Basheeruddin: 8897708237

# సారు..రూటే సెప'రేటు' అంట.!

## డబ్బులిస్తేనే 'ఫైలు' కదులుతుందట.?

- ప్రతీ పనికో రేటు 'ఫిక్స్'.?
- లిఖిత పూర్వకంగా జిల్లా కలెక్టర్ కు బాధితుడు 'యాగండ్ల.రమేష్ ఫిర్యాదు

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కొందరు అవినీతి అధికారులు తరచూ ఎక్కడికక్కడ.. ఎప్పటికప్పుడు ఏసీబీకి పట్టుబడుతున్నా.. ఇంకా కొందరు ప్రజల్ని 'జలగల్లా' పీల్చుతూనే ఉన్నారు. ఇలాంటి ఓ అధికారే జనాల అవసరాలను 'క్యాష్' చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారని ఓ బాధితుడి 'లిఖిత పూర్వక' ఫిర్యాదు ద్వారా వెలుగులోకి వచ్చింది. కథలాపూర్ మండలానికి చెందిన ఆ అధికారి గురించి బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు యాగండ్ల. రమేష్ ఫిర్యాదు ద్వారానైనా మార్పు వస్తుందేమోనని కథలాపూర్ వాసులు ఆశిస్తున్నారు.

## 'ధరణి' పోలేదు-'భూ-భారతి' రాలేదు

అప్పటి ప్రభుత్వ వ్యవస్థలో కొందరు రాజకీయ నాయకుల అండ ఉన్న అవినీతి అధికారుల మూలంగా నిజాయితీపరులైన సాధారణ ప్రజల ఆస్తులకు.. ముఖ్యంగా భూములకు రక్షణ లేకుండా పోయింది. ఎవరి ఆస్తులు ఎవరికి బదిలీ చేస్తారో తెలియని అయోమయ పరిస్థితిని రైతులు ఎదుర్కొన్నారు. ఆనాటి భూస్వాముల నుంచి సాదా బైనామా పత్రాలతో కొనుగోలు చేసి మూడు నాలుగు దశాబ్దాల కాలం సాగు చేసుకున్న రైతులు ప్రస్తుతం ఈ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. 'ధరణి పోర్టల్' ఉపసంహరించినప్పటికీ.. 'భూభారతి' వొచ్చినప్పటికీ అవినీతి యథావిధిగా కొనసాగుతూనే ఉందని రైతులు ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా




అవినీతి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధిత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాజకీయ నాయకుల చలవతోనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు వారికి కావలసిన జిల్లా, డివిజన్, మండలాలలోకి బదిలీ చేయించుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు నాయకుల అండదండలు ఉండటంతో చెలరేగిపోతున్నారు అనే వాదనలు వినిపిస్తున్నాయి%

## కథలాపూర్ తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలి

**బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు యాగండ్ల రమేష్**

జగిత్యాల జిల్లా కథలపూర్ తహసీల్దార్ పనితీరుపై బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నాయకులు యాగండ్ల రమేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. కథలాపూర్ మండలం లో అవినీతి పెరిగిపోయిందని,ప్రతీ పనికి ఒక 'రేటు' ఫిక్స్ చేసి పెట్టారని రమేష్ ఆరోపించారు .తహశీల్దార్ కార్యాలయం అస్తవ్యస్తంగా తయారైందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందని అందులో వివరించారు. ప్రతీ ఫైలుకు 'డబ్బులిస్తేనే' రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక.. మట్టి.. మొర .మైనింగ్ మొదలుకొని దాదాపు ప్రభుత్వానికి ఆదాయం చేకూరే అన్ని పనులకు 'పర్సనల్'గా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రమేష్ తెలిపారు.

## విద్యార్థులనీ వదలని సారు..

చివరకు విద్యార్థుల కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలకి కూడా డబ్బులు అడుగుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే..తాము అధికార విధులకు భంగం కలిగిస్తున్నారని కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా..రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాలని, ఇలాంటి 'అవినీతి' అధికారులపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు తహసీల్దార్ పై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.'దివ్యాంగుడి' సమస్య వైరలైతే.. యుద్ధప్రాతిపదికన కదిలిన అధికార యంత్రాంగం.. ఇలాంటి 'అవినీతి- అధికారుల'పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగు 'చర్యలు' ఉంటాయని భావించడం 'మైసూరు-పాక్'లో ఆ 'రెండు-పట్టణాల'ను వెదుక్కోవడమేనంటున్నారు సదరు 'తాహశీల్దారు-బాధితులు'.!!

# సర్టిఫికెట్ ఒకరిది.. బిజినెస్ మరొకరిది

## విచ్చలవిడిగా వెలుస్తున్న మెడికల్ షాపులు

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 14 :** గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ షాపులు ఈ మధ్యకాలంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఔషధ నియంత్రణ మండలి నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన బిజినెస్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే, తలనొప్పి, కాళ్లు , చేతులు గుంజడం, జ్వరం అని చెప్పగానే కొందరు వ్యాపారులు నాసిరకం మందు గోలీలు ఇస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు సరిగ్గా చేయకపోవడంతో, యదేచ్ఛగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అర్హత లేని వారు కూడా షాపులు నడిపిస్తున్నా రంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమకున్న పలుకుబడిని ఉపయోగించుకొని ఔషధ నియంత్రణ అధికారులను ముందుగా కలసి, తర్వాత వారిని లైన్ లోకి తెచ్చుకుని దర్జాగా షాపులు నడిపిస్తున్నారు.

## మెడికల్ దుకాణాలపై అధికారుల తనిఖీలు శూన్యం...

గ్రామాల్లో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులను నిబంధనలకు తుంగలో తొక్కి నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మెడికల్ దుకాణాల నిర్వాహకులు ప్రజలకు అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నా, నిబంధనలను పాటించకున్నా



అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మెడికల్ దుకాణాలను ఎలాంటి అర్హత లేకుండా కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడు తున్న మెడికల్ వ్యాపారస్తులపై కఠిన చర్యలుతీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నాసిరకం మందులతో ముప్పు...

మెడికల్ షాపులలో లభించే మందుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. షాపులలో ఇచ్చే మందులు సరిగ్గా పని చేస్తాయా లేదా అనే ఆందోళన నెలకొంటుంది. అప్పటికప్పుడు ఏది పడితే ఆ మందులను ఇస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. నాణ్యత లేని, నాసిరకం మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్న ప్రచారం కొనసాగుతోంది. నాసిరకం మందుల కట్టడిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
15 ఆగస్టు 2025


# సిఆర్ఎస్ తో తనకు ప్రత్యేక అనుబంధం ఉంది

- సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్ కు తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటుకు కృషి
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రేణిగుంట సిఆర్ఎస్ కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు... రేణిగుంట సి ఆర్ ఎస్ నందు గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా ఛైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా సి ఆర్ ఎస్ ఆవరణలో దేవసహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటీ పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ముందుగా సి ఆర్ ఎస్ లోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ యూనియన్ కార్యాలయాలకు వెళ్లి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఉద్యోగులు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. తనకు చిన్ననాటి నుంచి సిఆర్ఎస్ తో ప్రత్యేక అనుబంధం ఉందని తన తండ్రి గారు ముత్యాల రెడ్డి కూడా సిఆర్ఎస్ ఉద్యోగి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేసారు.. ఇప్పుడు తాను తుడా ఛైర్మెన్ గా తన తండ్రి గారి జ్ఞాపకార్థం సి ఆర్ ఎస్ ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఆర్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ తమ నివాస క్వార్టర్స్ లో నూతన రోడ్లు వేయాలని అదేవిధంగా తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన తుడా చైర్మన్ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లను వేస్తామని, తెలుగంగ పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో అధికారులు హిమజ బాయి, శ్రీనివాసరావు, రమేష్, రాజా రాజమోహన్, ఉద్యోగ సంఘం నాయకులు బాబు, సదాశివరెడ్డి, ముని కుమార్, శశిధర్,మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుకు భద్రత



## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :** నెహ్రూ యువ కేంద్రం,మై భారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై వ్యాస రచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించరు. వారికి ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, దేశాన్ని కాపాడడం అంటే పర్యావరణాన్ని కాపాడడం కూడా ఒక భాగమే అని,సహజ వనరులను రక్షించాలి, మన చుట్టూ ఉన్న ప్రకృతిని,జీవ రాశులను, గాలి, నీరు,నెల ను కాపాడటమే అని,పర్యావరణ కోసం నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం చాలా నిధులు కేటాయి స్తుందని, ఎద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నారని, వాటిని సంరక్షించాలని, లేని పక్షంలో భవిషత్తులో ఆక్సిజన్ సిలిండర్లుతో ఆక్సిజన్ పెట్టుకునే దుస్తితి ఏర్పడుతుం దని, స్వచ్ఛమైన గాలి కోసం అడవులకు వెళ్లాల్సి వస్తుందని, మనం బ్రతకాలి అంటే మన చుట్టూ ఉన్న జీవరాశులు కూడా బ్రతకాలి అని,మనం పూర్తి గా ప్లాస్టిక్ ను వాడకూడదని, నేటి నుండి ప్లాస్టిక్ ను బ్యాన్ చేసుకోవాలని సంకల్పం తీసుకోవాలి అని,"పీల్చే గాలి విషం అయితే భవిష్యత్ తరాలు విశదం అవుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం మరియు మై భారత్ జిల్లా వాలంటీర్ గంగిపల్లి స్వామి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధు వాణి,యువ నాయకులు పెద్ది శ్రావణ్, బొబ్బిలి గణేష్, మోతే నితిన్ ,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్సు పథకం ఆటో కార్మికులకు పెను శాపం

- మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి సిఐటియు డిమాండ్
- మెడకు ఉరితాలు ఆటో కార్మికులు వేసుకొని నిరసన



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫ్రీ బస్సు పథకం ఆటో కార్మికుల పట్ల శాపంగా మారిందని, యువ గళంలో మంత్రి నారా లోకేష్ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రైవేటు యాప్ రద్దు చేయాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతి బస్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్ నందు కార్మికులు మెడకు ఉరితాలు వేసుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమానికి ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వాసు అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర కేవేణుగోపాల్ మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకం లో భాగంగా మహిళల ఉచిత ప్రయాణానికి మేం వ్యతిరేకం కాదు దానిని మేము ఆహ్వానిస్తున్నాం. కానీ మాకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం. చాలామంది డిగ్రీలు చదువుకొని ఉద్యోగాలు దొరక్క ఆటో నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటోడ్రైవర్లకు సంక్షేమ బాధ్యత నేను తీసుకుంటానని నారా లోకేష్ హామీ ఇచ్చారు త్రాగునీరు టాయిలెట్ మౌలిక సదుపాయాలను కలిగిన ఆటో స్టాండ్లను ఏర్పాటు చేస్తామని ప్రమాద బీమా ను హెల్త్ ఇన్సూరెన్స్ ఆటో ఇన్సూరెన్స్ ని కలిపిస్తామని పోలీసులు ఆర్టీవో అధికారులు వేధింపులు లేకుండా చూస్తామని పోలీసులకు ఆటో డ్రైవర్ల నుండి అపరాధ వసూలు చేయాలని టార్గెట్ ఇవ్వమని 13 లక్షల మందికి వాహన మిత్ర అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని, సబ్సిడీలో ఎలక్ట్రికల్ ఆటోలను ఇస్తామని హామీ ఇచ్చారు నేటికీ సంవత్సరం అవుతున్న ఆటో కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా ప్రైవేటు యాప్ ఓలా ఉబర్ రాపిడో మరియు ఇతర కొన్ని ప్రైవేటు యాప్ల ఆటో కార్మికుల ప్రజల సంపదను కొల్లగొట్టి నిలువున దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వమే తమిళనాడు కేరళ రాష్ట్రంలో లాగా యాప్ ను నిర్వహించి వారి భారీ నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్మికుల పట్ల శాపంగా మారిన జీవో నెంబర్ 21 దక్షిణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి పి బుజ్జి ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి నగర ప్రధాన కార్యదర్శి జి వాసు నగర అధ్యక్షులు ఎన్ బాదుల్లా, శేషు, శీను శంకరయ్య గోపి ప్రసాద్ రాము కుప్పయ్య గణేష్, ఎం శ్రీనివాసులు కేశవులు చంద్రశేఖర్ శంకర్ రెడ్డి సుబ్బు ఏలుమలై నాగరాజు విజయ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో జి వాసు ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి

# కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ 5 షెటర్లు ఎత్తివేత



ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వచ్చి చేరుతున్న వరద నీరు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ 5 షెగట్టర్లను గురువారం మధ్యాహ్నం తెరిచి దిగువకు సంబంధిత అధికారులు నీటిని వదిలారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు బాగా పడుతున్నాయి. దీంతో ప్రాజెక్టుల్లోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ల వాగుల ఉధృతి బాగా పెరిగింది. దీంతో ఆ వాగుల నుండి పెద్ద ఎత్తున నీరు కోయిల్ సాగర్ లోకి వచ్చి చేరుతుంది. దీంతో పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా 13 షెటర్ల గాను ప్రాజెక్టు 5 షెట్టర్లను తెరిచి వదిలారు. ఇది ఇలా ఉండగా కోయిల్ సాగర్ షెట్టర్లు తెరవడంతో వాగు పరిసర గ్రామాలైన దేవరకద్ర, ధన్వాడ, చిన్నచింతకుంట మండలాల రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితిలో వాగులోకి వెళ్ళరాదన్నారు.

# మన్య వాగును పరిశీలించిన పేట జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 14 :** పేట జిల్లాలోని ధన్వాడ మండలం పాత పల్లి గ్రామ నికి నారాయణపేట జిల్లా కలెక్టర్ సి. పట్నాయక్ గారు మన్నెవాగును మరియు చిన్న వాగును పరిశీలించడం జరిగింది. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి స్కూల్ పిల్లలు గానీ ఇతర సిబ్బంది గానీ వరద ప్రభావం తగ్గేవరకు ఈ వాగులు దాటవద్దని అలాగే గ్రామపంచాయతీ సిబ్బందిని కచ్చితంగా ఉండేలా ఆదేశించడం జరిగింది. ఈ సంద్భంగా మాజీ సర్పంచ్ కృష్ణయ గారు మాట్లాడుతూ అత్యవసరంగా ఆరు పెద్ద పైపులు లేదా బ్రిడ్జిని నిర్మించాలని కోరినారు. ఎమర్జెన్సీ హాస్పిటల్ కి వెళ్ళాలన్నా రవాణా సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ గారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాములు గౌడ్, పాండు,రవి, రాంచేంద్రి, మల్లప్ప, కృష్ణయ, నర్సిములు, పాల్గొన్నారు.


# ఎబిఆర్ఎస్ఎం రాష్ట్ర సాంకేతిక విద్యా కార్యదర్శి యండమూరి భేటీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని అధ్యాపకుడు డా. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, ప్రసిద్ధ రచయిత మరియు మోటివేషనల్ స్పీకర్ యండమూరి వీరేంద్రనాథ్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం, యువతలో సానుకూల ఆలోచనాభావం పెంపొందించే మార్గాలు, అలాగే ఆధునిక సాంకేతికతను విద్యలో సమర్ధవంతంగా వినియోగించే అవకాశాలపై ఇద్దరూ చర్చించారు. డా. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యండమూరి రచనలు మరియు ప్రసంగాలు ఎన్నో తరాల విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయి. సాహిత్యం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తేవాలనే ఆయన దృక్పథం ఆదర్శనీయమని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం, నూనె అందజేత

## మానకొండూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి



**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్, గోపాలపూర్, హన్మాజిపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన తోడేటి బద్రి, ఈర్ల నర్సయ్య, అమ్మిగల్ల మల్లయ్య కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మానకొండూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి , ఎంజేఆర్ యువ ఫౌండేషన్ తరపున ఒక్కక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం,5 లీటర్లునూనె అందజేశారు .వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట నాయకులు నగునూరి శంకర్ ,తాళ్లపల్లి పర్శరాము గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, వీరగోని వెంకటేష్, భూంపెల్లి గోవర్ధన్ రెడ్డి, న్యాలపట్ల రవి, చొక్కల్ల లక్ష్మయ్య, బామండ్ల రాజు,నందికొండ సురేందర్ రెడ్డి,గుంటి అంజి, కొంకటి శివకృష్ణ, అమ్మిగల్ల సతీష్, సుమన్, బామండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ



- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 14 :** రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల నారాయణపేట జిల్లా లో పలు చెరువులు, కుంటలు, వాగులు నిండిపోవడంతో అలుగులు పారుతున్నాయి. గురువారం ఉదయం ప్రజల భద్రత పరిస్థితులను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు స్వయంగా ధన్వాడ మండలంలోని పాత పల్లి వాగు రోడ్డుపై ప్రవహిస్తున్నందున మరియు మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు మహబూబ్నగర్ నారాయణపేట ప్రధాన రహదారిపై అలుగు పారుతున్న సందర్భంగా పరిశీలించి అక్కడ ప్రజలతో స్వయంగా మాట్లాడి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు ఉన్నందున వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు, పోలీస్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే బయటికి రావాలని లేకుంటే ఇంట్లోనే ఉండాలని ఎస్పీ గారు కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు మరియు మట్టి మిద్దె ఇంట్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పలు చెరువులు అలుగు పారుతున్న సందర్భంగా ప్రజలు, పిల్లలు ఎవరు వెళ్లకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలుగు పారుతున్న దగ్గర ప్రజలకు పోవడానికి వీలు లేకుండా బారికెట్స్, వాహనాలను అడ్డు గా ఉంచి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. నిర్విరమంగా కురుస్తున్న వర్షాల వల్ల సంబంధిత రెవెన్యూ మున్సిపల్ అధికారులతో పోలీసులు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ప్రమాదం అంచున పొంగిపొర్లుతున్న వాగులు వంకలు, కుంటాల దగ్గరకు పిల్లలు, పెద్దలు వెళ్లరాదని, రోడ్లపై నీటి వరద ప్రవహిస్తుంటే ప్రజలు వెళ్ళరాదు అని వాహనాలు నడపరాదని సూచించారు. కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని, ముఖ్యంగా వ్యవసాయదారులు జాగ్రత్తలు తెలిపారు.కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు, పశువులను కాయడానికి వెళ్ళవద్దని, సరదాగా సెల్ఫీ ఫోటోలు తీయడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని ఎస్పీ గారు కోరారు.జిల్లా పరిధిలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు డయల్ 100 కి లేదా 24 7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో పలు వాగులు అలుగు పారి పొంగి పొర్లుతున్న సందర్భంగా అక్కడ బందువస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమునకు కృతజ్ఞతలు

## కే డి సి సి బ్యాంకు డైరెక్టర్ ఆల్వాల కోటి



**నేటిసాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మరియు జిల్లా సహకార బ్యాంకుల డైరెక్టర్లకు పదవీ కాలం మరో 6 నెలల పాటు పొడిగించినందుకు గాను ముఖ్యమంత్రి వర్యులు గౌ . శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర సహకార మరియు మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా మంత్రులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్ అలాగే ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ మరియు మేడిపల్లి సత్యంకు కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ అలవాల కోటి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మ న్యాయాల తేజస్వి కృష్ణతత్వ శోభ



**నేటి సాక్షి - జగిత్యాల రాధారపు నర్సయ్య :** "ఎక్కడ కృష్ణతత్వం కొలువై ఉంటుందో అక్కడ ధర్మం, న్యాయం నిండుగా బతికే ఉంటాయి" అని స్లేట్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వప్న అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని స్లేట్ హైస్కూల్ ప్రాంగణం అందాల వేదికగా మారింది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారులు తానే కృష్ణుడనుకున్నట్లుగా మకరంద హాసం చిందించగా, విద్యార్థినులు గోపికల వేషధారణలో భక్తిరసాన్ని పంచారు. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే ఆటతో ప్రాంగణం కేరింతలతో మార్మోగింది. ప్రతి చప్పుడూ ఉత్సాహానికి నాంది పలికింది. విద్యార్థుల ఆనందోత్సాహం చూడగానే గోకులం పల్లెలో అడుగు పెట్టినట్లనిపించింది. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కృష్ణభక్తిని మరింత ముద్ర వేశారు.

# వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 14 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం కంసానిపల్లి నుండి యమునానిపల్లె పాత పల్లి వాగు లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికా రులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రాంచందర్ ఎంపీడీవో, తహసిల్దార్ కాంగ్రెస్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి, నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సందడి



**నేది సాక్షి ఆత్మకూర్ :** హనుమకొండ జిల్లా పెగడపెల్లి గ్రామ శివారులోని పలివెల్పుల గ్రామంలో శ్రీ మహాంకాళి కేదారేశ్వర ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల చెందిన భక్తులు ఆలయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన పోరండ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులను సమర్పించుకున్నారు. ప్రతి ఏటా ఆలయ శివారులోని వంగపహడ్, అరపెల్లి, ముచ్చర్ల నాగారం, పెగడపెల్లి, డటతదితర గ్రామాలు ప్రజలు తండుపతండలుగా తరలి వెల్లి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## అక్కంపేట లో మహిళా కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**నేటి సాక్షి ఆత్మకూర్ :**మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ 20 లక్షలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గతంలో మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. పరకాల నియోజక వర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబో తున్నామని అన్నారు.32 కోట్ల రూపాయ లతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయ బోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఆశీర్వదిం చాలన్నారు.పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా మార్చారని, అలాగే డిజిటల్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గచేస్తానని, గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరైనదని, రూ 50 లక్షల రూపాయలతో సీతారామస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు,నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు కొనుగోలు,తదితర సంక్షేమ పథకాల నా అమలు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆత్మకూరు సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు మాజీ జెడ్పిసి రాజు అక్కంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు కాంగ్రెస్ నాయకులు ఓదెల సతీష్ ఓదెల రాంబాబు రాజేష్ మహిళా సమైక్య అధ్యక్షురాలు బొల్లె బోయిన అరుణ తోపాటు వివో అధ్యక్షుల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు మహిళలు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సీరియల్ నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఆత్మకూర్ కెనరా బ్యాంక్ సేవలు

- ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్న వైనం
- బ్యాంకు సేవల కోసం పడిగా పులు
- మహిళలు, వృద్ధులు వికలాంగులకు శాపంగా మారిన బ్యాంకు దూర భారం
- ఊరి మధ్యలో మినీ బ్యాంక్ ఏర్పాటు చేయాలి
- ఆత్మకూరు కెనరా బ్యాంక్ ఖాతాదారులు




**నేటి సాక్షి .ఆత్మకూర్ :** ఆత్మకూర్ కెనరా బ్యాంక్ సేవలు అధ్వానంగా తయారయ్యాయని పలువురు బ్యాంకు ఖాతాదారులు వాపోతున్నారు. బ్యాంక్ సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తూ ఖాతాదారులకు సేవలు అందించడంలో చుక్కలు చూపిస్తున్నారని ఖాతాదారులు మండ పడుతున్నారు . ఖాతాదారులు బ్యాంకు లావాదేవీల కోసం వస్తే రోజంతా పడి గా పులు కావాల్సి వస్తుందని పని అయితదో కాదో నమ్మకం లేకుండా పోతోందని వివిధ గ్రామాల ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఆత్మకూర్ కెనరా బ్యాంక్ ఆత్మకూరు మండలం తో పాటు ఇతర మండలాల్లోని గ్రామా లు బ్యాంకు దత్తత తీసుకుంది. దీంతో బ్యాంకుకు రోజు పెద్ద మొత్తంలో ఖాతా దారులు లబ్ధిదా రులు వస్తుంటారు. కానీ వారికి సేవలం దించడంలో మాత్రం వెనుకబడి పోతుందని ఆరోపణలు వస్తున్నాయి. బ్యాంకులో చెల్లింపులు రెన్యువల్స్ విత్డ్రా లు జరగాలంటే రోజంతా క్యూ లైన్ లో నిలబడాల్సి న దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు పని కోసం సిబ్బంది వద్దకు వెళ్తే ఈ పనినాది కాదు అంటూ సిబ్బంది ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఖాతా దారులను అయోమయానికి గురి చేస్తున్నారని మండి పడుతున్నారు. రోజంతా సిబ్బంది సెల్ ఫోన్ లోనే గడుపుతూ ఖాతాదారుల పట్ల నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తున్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి వచ్చే ఖాతాదారులను ఈసడించుకుంటూ లోకువ చేసి మాట్లాడుతున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోన్స్ రెన్యువల్స్ కోసం వచ్చిన ఖాతాదారులను ఇప్పుడు రా అప్పుడు రా అంటూ రోజులకు తరబడి తిప్పు కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి .ఇదేమిటని ప్రశ్నిస్తే ఇబ్బందులు ఉంటాయి అంటూ దురుసుగా సమాధానం వస్తుందని బహాటంగా ఆరోపిస్తున్నారు. ఖాతాదారులకు సేవలందించేందుకు సరైన సరిపడ సిబ్బందిని నియమించాల్సి ఉందని ఖాతాదారులు అంటున్నారు. కాగా బ్యాంకు మండల కేంద్రంలో ఉన్నప్పటికీ ఊరు చివరగా ఉండటంతో మహిళలు, వృద్ధులు వికలాంగులు, ప్రయాస కోర్చి బ్యాంకుకు నడిచి వెళ్లినప్పుడు వెళ్లిన పని కాకపోతే మా రోదన వర్ణాతీతంగా ఉందని ఓ ఖాతాదారుడు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి ఊరి మధ్యలో ఒక మినీ బ్యాంకు ను ఏర్పాటు చేసి కెనరా బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు పనితీరు మెరుగుపరిచి ఖాతాదారులకు సేవలు అందించాల్సిందిగా కోరుతున్నారు.

# విధి విశ్వసనీయతకు ప్రతీకలైన.. ఇద్దరు విజేతలు

- జగిత్యాల జిల్లా నుంచి ఇద్దరు పోలీస్ అధికారులకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్

**నేటి సాక్షి - జగిత్యాల రాధారపు నర్సయ్య :** కర్తవ్యనిష్ఠ, అంకితభావం, నిజాయితీ..ఈ మూడు విలువలతో పోలీస్ శాఖలో ముద్రవేసిన ఇద్దరు అధికారి పేర్లు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు జగిత్యాల జిల్లా నుంచి ఇద్దరు ఎఎస్ఐలు ఎంపిక కావడంతో జిల్లావాసులు గర్వంగా భావిస్తున్నారు. ఈ విజేతలు స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ రాజేశుని శ్రీనివాస్, మల్యాల పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణ కుమార్. వీరిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్వయంగా అభినందించారు. "విధినిర్వహణలో కష్టపడి పనిచేసే అధికారులకు గుర్తింపు రావడం హర్షణీయం. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీస్ అధికారులకు ఈ గౌరవం లభించగా, అందులో మా జిల్లాకు చెందిన ఇద్దరు ఉండటం గర్వకారణం" అని ఎస్పీ అన్నారు.





### మూడున్నర దశాబ్దాల అంకితభావం

రాజేశుని శ్రీనివాస్ 1989లో కానిస్టేబుల్‌గా పోలీస్ సేవలో అడుగుపెట్టి, 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2019లో ఎఎస్ఐగా పదోన్నతి పొందారు. 2012లో రాష్ట్ర పోలీస్ సేవా పథకం, 2019లో ఉత్తమ సేవా పథక అవార్డు అందుకున్నారు. గత 36 ఏళ్లుగా ఎలాంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వర్తిస్తూ, క్రమశిక్షణకు ఆదర్శంగా నిలిచారు. రుద్ర కృష్ణ కుమార్ కూడా 1989లో కానిస్టేబుల్‌గా చేరి, 2017లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2021లో ఎఎస్ఐగా పదోన్నతి పొందారు. 2022లో రాష్ట్ర పోలీస్ సేవా పథకం అవార్డు అందుకున్నారు. 36 ఏళ్లుగా నిరంతరాయంగా ప్రజాసేవ చేస్తూ, విధి నిబద్ధతకు ప్రతీకగా నిలిచారు.

### గౌరవానికి మూలం ఎ కర్తవ్యపరచిత్యం

వీరిరువురి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఇండియన్ పోలీస్ మెడల్‌తో సత్కరించడం, వారి కృషికి సరైన గుర్తింపు అని సహచరులు, అధికారులు అభిప్రాయపడ్డారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- డీజేలు, అధిక శబ్ద సౌండ్ సిస్టంలపై పూర్తిస్థాయి నిషేధం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో, శాంతి భద్రతలతో పూర్తయ్యేలా ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం జిల్లాలో పూర్తిగా నిషేధించబడిందని ఆయన స్పష్టం చేశారు. 'గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని భద్రతా చర్యలు చేపడతాం. ఉత్సవాలు భక్తి, ఆనందానికి ప్రతీకగా సాగాలి అసౌకర్యం లేదా భయభ్రాంతులకు కారణమయ్యే చర్యలకు తావులేదు' అని ఎస్పీ అన్నారు.

### శాంతి భద్రతలపై కఠిన నిఘా

జగిత్యాల జిల్లాలోని రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతోందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, రూమర్లను నమ్మవద్దని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.



# నదీ స్నానానికి వచ్చేవారు అప్రమత్తంగా ఉండండి

- గోదావరి ప్రవాహం ఉధృతం
- ధర్మపురిలో నది పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలన
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** భారీ వర్షాల కారణంగా గోదావరి నది ప్రవాహం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ధర్మపురిలో గురువారం గోదావరి తీర ప్రాంతాన్ని సందర్శించిన ఎస్పీ, ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహ వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి విడుదల కొనసాగుతున్న దృష్ట్యా గోదావరి ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నదిలోకి దిగకండి సెల్ఫీలు వద్దు గోదావరి ఉధృతిని ఆస్వాదించేందుకు నది వద్దకు వెళ్లడం, నదిలో స్నానాలు చేయడం, సెల్ఫీలు, ఫోటోలు తీయడం ప్రమాదకరమని హెచ్చరించారు. 'నీటి ప్రవాహం వేగాన్ని అంచనా వేయడం సాధ్యం కాదు కాబట్టి ప్రాణాలకు హాని కలిగించే చర్యలకు పాల్పడకండి' అని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.



### అధికారులకు అప్రమత్తత ఆదేశాలు

పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆలయ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని, వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం అవగాహన కల్పించాలని కూడా సూచించారు.

# పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య



- వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులను ముంచింది
- కేసిఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 14 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ తమ పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు.రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందన్నారు.గతంలో కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మ-రణించారని గుర్తు చేశారు. నిజంగా రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే వారన్నారు.రేవంత్ రెడ్డికి మానవత్వం లేదన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,దిందా గ్రామ బిసిలు భూముల గురించి అడిగితే మాత్రం అరెస్ట్ చేయడం,బిసిలకు మోసం చేయడం కాదా అని నిలదీశారు.రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిరసన,ధర్నాలు చేయలేదని శాంతియుతంగా వారి సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారు-ణమన్నారు.బిజెపి ఎమ్మెల్యే వారి ఓట్లతో గెలిచి, ఈ రోజు వారి గురించి మాట్లాడడంలేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం దృష్టికి,కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని,ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు.వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని,వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.రైతులను ఇబ్బంది పెడుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల వెంట బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# చెరువులను పరిశీలించిన మరికల్ మండల తాసిల్దార్



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 14 :** కురిసిన వర్షాలకు గత రెండు రోజులుగా మరికల్ మండలం పరిధిలోని తదితర గ్రామాలలో చెరువులు వర్షం నీళ్ళకు అలుగులు పారుతున్నాయి. గురువారం మరికల్ మండల తాసిల్దార్ రామకోటి నాయక్, కొండన్న, పేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పరిశీలించారు. మరికల్ మండలంలోని ఇబ్రహీంపట్నం, మరికల్ ధర్మన్న కుంట, అప్పంపల్లి గ్రామ చెరువులను పరిశీలించడం జరిగింది.

# నేడు టెక్కలయ్య దర్గాను దర్శించుకోనున్న సరోజ్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 14 :** మహబూబ్ నగర్ జిల్లా కొత్తకోట మండలంలో శుక్రవారం జరుగు టెక్కలయ్య దర్గా ఉర్సు వేడుకల్లో దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు దర్గాలో జరుగు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు.



# విద్యార్థినీ విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని పారువెళ్ల గ్రామంలో పూర్వ విద్యార్థులు 1989.1990.టెన్త్ బ్యాచ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టై.బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. మరియు బ్యాచ్ సభ్యులు. బోడ ప్రతాప్ రెడ్డి. పత్తికుంటపల్లి సుధాకర్. జవారిపేట్ బాలయ్య . రాములు. రవీందర్ రెడ్డి టీచర్. రెడ్డి సంఘం అధ్యక్షులు పి మల్లారెడ్డి. చెన్నాడి మధుసూదన్ రెడ్డి. చెన్నాడి లచ్చిరెడ్డి. పిట్టల రాములు . తదితరులు పాల్గొన్నారు

# 79వ, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో దేశ భక్తి గేయం

"పిల్లల్లారా పాపల్లారా..! రేపటి భారత పౌరుల్లారా..!!
భారత దేశం ఒకటే ఇల్లు భారత మాతకు మీరే కళ్ళు
జాతి పతాకము పైకెగరేసి జాతి గౌరవము కాపాడండి
బడిలో బయట అంత కలసిభారతీయులై మెలగాలి
కన్యాకుమారానికి కాశ్మీరానికి అన్యోన్యతను పెంచండి
వీడని బంధం వేయండి.!!–చిట్యాల రక్ష 5వ తరగతి
యూపీఎస్ గాంధీ పార్క్ పాఠశాల మిర్యాలగూడ



# మద్యం తాగి వాహనం నడిపితే జైలు తప్పదు

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో యువకుడికి 10 రోజుల శిక్ష

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** మద్యం సేవించి వాహనం నడపడం కేవలం మీ ప్రాణానికే కాదు%ొ% ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు వెల్గటూర్ ఎస్ఐ ఉమ సాగర్ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కండెల ప్రశాంత్ (28) మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి, ధర్మపురి న్యాయమూర్తి ఏగి జానకి ఎదుట హాజరు పరచగా, 10 రోజుల జైలు శిక్ష విధించారు.కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ ఉమ సాగర్ మాట్లాడుతూ, 'మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. ఇది మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు. అందుకే దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదు' అని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మద్యం తాగి డ్రైవ్ చేస్తే జరిమానా ం జైలు శిక్ష తప్పదుప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఇతరుల జీవితాలకు ముప్పు ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# చెరువుల మారిన ప్రభుత్వ పాఠశాల

**విద్యార్థులకు ఇబ్బందులు**



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 14 :**పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో కొద్దిపాటి వర్షానికి ప్రభుత్వ పాఠశాల ఉమ్మడి జిల్లా బిసి ఐక్యవేదిక లింగం గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రతి వర్షాకాలం కొద్దిపాటి వర్షానికి ప్రభుత్వ పాఠశాల చెరువుల మారుతుందని ఆయన వివరించారు. అధికారులకు 10 సార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. ఆగస్టు 15న జెండా పండుగ చేయలేని పరిస్థితి దాపురించిందని ఆయన వివరించారు. పాఠశాల కాంపౌండ్ మొత్తం నీళ్లతో నిండుకుండలా చేరిందని ఆయన వివరించారు. పరిశీలించిన వారిలో మధుసూదన్, గోవిందు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరికల్ మండల తాసిల్దార్ కొండన్న, ఏపి ఓ పావని లు పసుపుల ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు

**స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. “భారత స్వాతంత్ర్య సముపార్జన సాధనలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పాత్ర” ( ద రోల్ ఆఫ్ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆన్ అటెయినింగ్ ఫ్రీడమ్ ఫర్ ఇండియా) “ అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలు రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్/ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు/ తల్లిదండ్రులచే ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ లో డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎం.ఎస్. మొబైల్స్ లో ఆగస్టు 16వ తేదీ సాయంత్రం 7 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పై భాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్టు హమీద్ షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సేవలందించాలి పేదలకు అండగా నిలవాలి

**ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(కర్లపాలెం) :** విపత్కర పరిస్థితుల్లో కాలవకట్లపై, ఉండడానికి కూడా సరైన నివాసాలు లేని గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు అందించి పేదవారి ఆకలి తీర్చిన వారు అయ్యారని కర్లపాలెం మండల ఇంచార్జ్ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలోని లంక కాల్వ కట్ట పై నివసిస్తున్న గిరిజనులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిని వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న యానాదులకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారన్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహకారం అందించడం, అభినందనీయమని ,అదేవిధంగా మరి కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు నిరుపేదలు ఉండే ప్రాంతాల్లో బాధితులకు సహాయం అందించాలని ఆయన కోరారు ఆపదలో ఉన్న వారి ఆదుకునే లక్ష్యంతో ఫ్రెండ్స్ అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, మద్దిబోయిన గోపి,బండి శ్రీనివాసరావు,యలవల శ్రీనివాసరావు,తన్నీరు గోపి,నందిపాటి శ్రీరామ్ సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు, కే రవి, కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి (కరీంనగర్) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా గోడ ప్రతులను పి.ఆర్.టి.యు టి.యస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డిలు టిజిఇజేఎసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి కాళీ చరణ్, జేఏసీ నేతలు లక్ష్మణరావు, కిరణ్ కుమార్ ,రాజేష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామస్వామి శంకర్, పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి పత్రికా సంపాద వర్గ సభ్యులు జమీల్ గార్లతో కలిసి టి.యన్.జి.వో భవన్ లో ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు తమ మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు ఈ సందర్భంగా విచ్చేసిన జేఏసీ జనరల్ సెక్రెటరీ మడిపల్లి కాళీ చరణ్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుకై పి ఆర్ టి యు సంఘ పక్షాన మహాధర్నా కు పిలుపనివ్వడం సమస్య పట్ల సంఘానికి ఉన్న నిబద్ధత తెలుపుతుందని, మహాధర్నా విజయవంతం చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కలసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ హక్కును కాలరాస్తూ... ఒకటి సెప్టెంబర్ 2004 నాడు ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ పి ఆర్ టి యు ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో హైదరాబాద్, న్యూ ఢిల్లీలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం చేయటం, ధర్నా కార్యక్రమాలు నిర్వహించటం, ఆందోళనలు చేయటం, పాత పెన్షన్ విధానం అమలు కొరకు ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరిగింది. కానీ నేటి వరకు సి.పి.యస్ రద్దు గావించబడలేదు. కేంద్రం దాని రూపం మారుస్తూ యూనిఫైడ్ పెన్షన్ స్కీం అనే కొత్త పెన్షన్ స్కీం పథకాన్ని ప్రారంభించి ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం చేశారని పేర్కొన్నారు.ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి పిలుపుమేరకు పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించాలని కోరారు

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహన నడిపితే చర్యలు
- త్రిబుల్ రైడింగ్ మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు.
- చందోలు ఎస్సై శివ కుమార్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (పిట్టలవానిపాలెం, చందోలు)** : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పసరిగా పాటించాలని చందోలు ఎస్సై మర్రి శివకుమార్ అన్నారు. చందోలు రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు.బాపట్ల జిల్లా తుషార్ డూడి జిల్లాలో యాక్సిడెంట్ అనేది జరగకూడదు ఎవరికి ప్రాణాపాయం కాకూడదనే సంకల్పంతో ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని చందోలు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ఎవరిని ఎక్కించరాదని వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, వాహనాన్ని నడపాలి, వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్, కారు నడిపేప్పుడు సీట్ బెల్ట్‌లను తప్పనిసరిగా ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులు శిక్షార్హుల వుతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వారితోపాటు ఇతరుల జీవితాలు నాశన మవుతాయని పేర్కొన్నారు. టు వీలర్ పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించవద్దని తెలిపారు.. అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి అపరాధ రుసుము విధించారు.ఈకార్యక్రమంలో వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



- రైతే..దేశానికి వెన్నుముక...
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ఏపీ సీఎం చంద్రబాబు ధ్యేయం
- మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృతనిశ్చయంతో పనిచేస్తున్నాం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే భాను ప్రకాష్

**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) నగరి (చిత్తూరు) :**రైతే దేశానికి వెన్నెముక అనీ.., ఈ నేపథ్యంలోనే అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ క్రమంలోనే అన్నదాత సుఖీభవా పథకానికి శ్రీకారం చుట్టి, పెట్టుబడి నిధి కింద ఏటా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతన్నలకు అందించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. తొలివిడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను అన్నదాతల ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ దార్శనికతనకు నిదర్శనమన్నారు.అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నగరి నియోజకవర్గం రైతన్నలు గురువారం నగరిలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై.., జై జవాన్ జై కిసాన్ అని నినాదాలు చేస్తూ.. ట్రాక్టర్లు నడుపుతూ ప్రారంభించారు.అంతకుముందు నగరికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యే, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ లకు నగరి నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు ,కార్యకర్తలు, రైతులు, మహిళా రైతులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి సుమారు రెండు కిలోమీటర్లు ర్యాలీలో పాల్గొని, రైతన్నలకు దన్నుగా నిలిచారు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని నిరూపించారు. తర్వాత నగిరి వ్యవసాయ మార్కెట్లో జరిగిన రైతు సంబర సభలో పాల్గొని, ప్రసంగించారు. రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ అందరి పై ఉందన్నారు. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచే స్తోంద న్నారు. వ్యవసాయం, పరిశ్రమలు సమన్వయంతో పనిచేసి నప్పుడే దేశం ప్రగతి పథంలో పయని స్తుందన్నారు. ఈసారి మామిడి పంట అధిక దిగుబడిని తాము ముందే గ్రహించి.., రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియజేశామన్నారు. దీనికి తక్షణం స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు.., ఆ దిశగా చర్యలు చేపట్టి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకున్నారని వివరించారు. ఇకపోతే చిత్తూరు పార్లమెంటులో మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారానే మామిడి రైతుల సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించినవారిమవుతామని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.., మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృత నిశ్చయముతో పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు.నగరిలోని ఓం శక్తి ఆలయం, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా, మార్కెట్ యార్డ్ వరకు కొనసాగిన అన్నదాత సుఖీభవా ట్రాక్టర్ల ర్యాలీ జై జవాన్.. జై కిసాన్ నినాదాలతో హోరెత్తింది

**రెడీమేడ్ కుట్టు పరిశ్రమను సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు...**

సమావేశానంతరం నగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులోని రెడీ మేడ్ పరిశ్రమను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ సందర్శించారు. అక్కడ దర్జీలు కుట్టు మిషన్ల ద్వారా షర్టులను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదే సమయంలో ఎందరికో ఉపాధినిస్తున్న రెడీమేడ్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు.

**నగిరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ తో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు**

నగరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ నగిరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్ తో సమావేశమయ్యారు.. నగరిలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో నగరి నియోజకవర్గం, నగిరి మండలం, తెరణి గ్రామానికి చెందిన దళితులు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు విన్నవించగా తక్షణం స్పందించిన ప్రజా ప్రతినిధులు.., తెరణి గ్రామ దళితులకు ఇంటి స్థలాలను కేటాయించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి సూచించారు. ఎంపీ ఎమ్మెల్యేల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించిన జిల్లా కలెక్టర్.., బాధితులకు ఇంటి స్థలాలను మంజూరు చేసి, వారి సమస్యకు అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. ఇలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.., ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజానీకానికి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదే సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
15 ఆగస్టు 2025


# వరదల్లో ప్రాణనష్టం జరగకూడదు

జిల్లా కలెక్టర్ లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్





**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** భారీ వర్షాల దెబ్బకు ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకూడదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను గట్టిగా హెచ్చరించారు. వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఎలాంటి లోపం ఉండరాదని స్పష్టం చేశారు.

### వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష

గురువారం హైదరాబాద్ సచివాలయం నుంచి సీఎస్ కే. రామకృష్ణారావు సమక్షంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద పరిస్థితులు, నివారణ చర్యలు, రైతులకు యూరియా సరఫరా వంటి అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు.

### జిల్లాలకు కోటి రూపాయల

### చొప్పున సహాయ నిధులు

రెండు రోజులుగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రానున్న రోజుల్లోనూ కొనసాగనుందని మంత్రి తెలిపారు. వరద సహాయక చర్యల కోసం జిల్లా వారీగా కోటి రూపాయల చొప్పున ముందస్తుగా నిధులు విడుదల చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా ఇస్తామని చెప్పారు. నష్టపోయిన ప్రజలకు తక్షణ పరిహారం అందించేందుకు కలెక్టర్లు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

### రెడ్ అలర్ట్ లోతట్టు ప్రాంతాల ఖాళీ

సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ తూర్పు, దక్షిణ జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించామని, మిగతా ప్రాంతాల్లోనూ భారీవర్షాల అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రాకూడదని ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### వాగులు పొంగితే వంతెనలు మూసేయాలి

పట్టణాల్లో నీరు చేరే అవకాశం ఉన్న ప్రదేశాల్లో ముందే చర్యలు తీసుకోవాలని, వాగులు, చెరువులు పొంగే సమయాల్లో వాటి సమీపంలోని రహదారులు, కల్వర్టులు, వంతెనలు తక్షణమే మూసివేయాలని మంత్రి స్పష్టం చేశారు.

### యూరియా నిల్వలు సమృద్ధిగా ఉంచండి

సాగు విస్తీర్ణం పెరుగుతున్నందున రైతులకు అవసరమైన యూరియా నిల్వలు ఎక్కడా కొరత లేకుండా సమృద్ధిగా ఉంచాలని వ్యవసాయ శాఖను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల, ఆరోగ్య, వ్యవసాయ, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా.!

రామకృష్ణ ఆశయాలను కొనసాగిద్దాం



- ఘన నివాళులర్పించిన-చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మధ్యబోయిన రామకృష్ణ సంతాప సభ కు టివిటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొని, రామకృష్ణ చిత్ర పటానికి, పూల మాలలూ వేసి, మౌనం పాటించి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం టివిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ పేరు మీద పాటను ఆవిష్కరించారు. రామకృష్ణ అమర్హై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రామకృష్ణ కుటుంబం అధైర్య పడొద్దని, ఆపద సమయంలో టివిటి ఫౌండేషన్ అండగా ఉంటుందని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రామకృష్ణ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన టివిటి ఫౌండేషన్ కు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఫౌండేషన్ స్థాపితం నుండి నేటి వరకు రామకృష్ణ హాయంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. ఫౌండేషన్ లో చురుకుగా పనిచేస్తూ పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పేవాడని గ్రామంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అనేక రకాల కొత్త ఆలోచనలతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశాడని...ఆయన ఆశయాల అడుగుజాడలో టి.వి.టి ఫౌండేషన్ గ్రామ ప్రజలకు నిరంతరం మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, మధ్యబోయిన శ్రీను, చింతకాయల వీరేందర్, కోల.సైదులు, కోల నరసయ్య, చెరుకుపల్లి సుమన్,ముండ్ల కళ్యాణ్,పేర్ల గోపి, మత్స్యశాఖ సంఘ నాయకులు, టివిటి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులే కాదు - రాబోయే ఎన్నికలలో కూటమిదే విజయం

- ఉప ఎన్నికలలో గెలిచిన అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి కడప జిల్లా లో పులివెందులలో జడ్పిటిసి మరణించడంతో ఉప ఎన్నికల రావడం జరిగింది ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఉప ఎన్నికల నిర్వహించింది. ఈ ఉప ఎన్నికలలో ఫలితాలలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలలో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ ఇకనుంచి రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమి ప్రభుత్వందే విజయం అని గత సార్వత్రిక ఎన్నికలలోనే రాష్ట్ర ప్రజలు తెలియజేశారు. అయినను గత ప్రభుత్వ పెద్దలు నోటికి వచ్చినట్లు మాట్లాడి వారి అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఓటమి చెందినపుడు ప్రజలకు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని చెప్పలేని ప్రజా నాయకులు ఒక నాయకులేనా అని ఈ సందర్భంగా నేను గత ప్రభుత్వ పెద్దలను అడుగుతున్నాను. ఈ ఉప ఎన్నికల్లో విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, అభిమా నులకు కృతజ్ఞతలు మరి ముఖ్యంగా గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యువ నేత లోకేష్ కి అభినందనలు. మా నాయకుడు స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజ కవర్గంలో చేస్తున్న కృషి గణనీయం అన్నారు. అదే విధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బాపట్ల నియోజకవర్గం మొత్తం కూటమి విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. తదుపరి ముందుగా బాపట్ల జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోళ్లపడకల్ పశువుల దావఖానా శిథిలావస్థ

### వైద్యుడు లేక రైతులు ఇబ్బందులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామ పశువుల దావఖానా నిర్వహణ లేమితో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వం నిర్మించిన భవనం మామూలు స్థితిలో ఉన్నప్పటికీ, వినియోగం లేకపోవడంతో పాడైపోతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ శాశ్వత వైద్యుడు లేడు. రైతులు,పశుపోషకులు పశువులకు చికిత్స కోసం సమీపంలోని ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. అప్పుడప్పుడు వైద్యుడు ఫోన్ చేస్తే వచ్చి వెళ్లిపోతున్నా,భవనంలో నిరంతర వైద్య సేవలు లేవు. దావఖానా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి పరిశుభ్రత కోల్పోయింది. భవనం పైకప్పు స్లాబ్ కూడా దెబ్బతిని ఎప్పుడైనా ప్రమాదకర స్థితి ఏర్పడే అవకాశం ఉంది. పశువులకు వైద్యం కోసం వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దావఖానాను తక్షణం మరమ్మతు చేసి,శాశ్వత వైద్యుడిని నియమించి, సదుపాయాలు కల్పించాలని గ్రామ పశుపోషకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అభిమాని వివాహ వేడుకలో గాదె మధుసూధన రెడ్డి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా(పిట్టల వాని పాలెం) :** బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని కొత్తపేట లో జరిగిన తన అభిమాని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వెళ్లి నవ వధూవరులు వరులు చి:అశోక్ రెడ్డి,చి:ల:సౌ హేమ శ్రీ లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట గోవతోటి విజయ్,డేగల రవి రెడ్డి,దోమ శ్రీనివాసు రెడ్డి,పులి నాగేశ్వరరావు,బాల శివకృష్ణారెడ్డి,డేగల దుర్గారెడ్డి, పులుగు సుబ్బారెడ్డి,కుంచుల కిరణ్ కుమార్ రెడ్డి,పులుగు గోపి రెడ్డి, పరిశ నాగరాజు రెడ్డి, దొంతి మాను గోపిరెడ్డి మరియు గాదె యువసేన తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో..."జెండా పండుగా"




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రధాని నరేంద్ర మోడీ ఘర్ ఘర్ తిరంగా పేరుతో శ్రీకారం చుట్టిన జాతీయ జెండా పండుగను గురువారం మిర్యాలగూడ పట్టణంలో బిజెపి పార్టీ వన్ టౌన్, టూ టౌన్ మరియు మండల అధ్యక్షులు సమక్షంలో సుమారు ఏడు వందల మంది కళాశాల విద్యార్థులు, రాష్ట్ర జిల్లా మరియు సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి యువతకు వారి యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేస్తూ, భారతీయులంతా ఒకటే అని జాతీయవాదానికి మద్దతు తెలుపుతూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, టూ టౌన్ అధ్యక్షులు పెద్దబోయిన వీటి యాదవ్, మండల అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, సాదినేని శ్రీనివాస్ సజ్జల నాగిరెడ్డి, బంటు సైదులు, శ్రీకాంత్, శేఖర్, సరిత, రమేష్, మండల సోములు తదితరులు పాల్గొన్నారు.

# ధనమ్మ కర్మక్రియలకు భూమన కరుణాకర్ రెడ్డి హాజరు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం ఆగస్టు 14 :** మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ ప్రచార విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యోగానంద రెడ్డి మాతృమూర్తి ధనమ్మ కర్మక్రియలకు గురువారం మధ్యాహ్నం టిటిడి మాజీ చైర్మన్, వైఎస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగానంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం ధనమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 14 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... కప్పటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో....సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు మండల అధికార ప్రథినిది ఎగ్గిడి క్రిష్ణ కురుమ 45 వ జన్మదినాన్ని పురస్కరించుకొని అందుగుల సత్యనారాయణ ఆద్వర్యంలో పెద్దమ్మ దేవాలయం ఏ ఎన్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సభావట్ గణేష్ నాయక్, ఉండెల్లి బాబూరావు, ఏకుల మహేందర్,నర్సింహ శాలివాహన, గోలాల్,యాదగిరి, శ్రీకాంత్ ,యాదయ్య,సాయులు కాంగ్రెస్ నాయకులుతో పాటు పార్టీలకు అతీతంగా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అఖండ భారత్ దినోత్సవం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** అఖండ భారత దివస్ మన దేశం సమగ్రంగా, ఏకీకృతంగా ఉన్నట్టుగా ఉన్నట్లు జరుపుకునే ఒక ప్రత్యేక దినం దీనిలో మన దేశం యొక్క ఏకత, భౌగోళిక సరిహద్దులు, సంస్కృతి, చరిత్ర అన్నింటినీ స్మరించు కుంటూ, సమైక్యతను, అభివృద్ధిని ఉత్సవంగా జరుపుకుంటారు కావున విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆగస్ట్ 14 గురువారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్షక్ ఆడెపు నరేష్ ప్రఖండ అధ్యక్షులు శాతల లక్ష్మణ్ ,గొల్లపల్లి మండల అధ్యక్షుడు కుభార్కర్ అరుణ్, మండల కార్యదర్శి ఆవుల వెంకటేష్, మండల గోరక్షక్ జంగిల్ సత్యం, నాయకులు కట్ట మహేష్, సంఘ్ ఖండ వ్యవస్థ ప్రముఖ్ శ్రీకోటి నీలకంఠం, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన దయాకర్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 14 :**కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తంబూరు దయాకర్ రెడ్డి గురువారం సందర్శించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతున్నాయో సబ్ రిజిస్ట్రార్ పద్మని అడిగి తెలుసుకున్నారు.. అలాగే స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు.. అవినీతికి అవకాశం లేకుండా పకడ్బందీగా స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అన్నారు.. ఎస్సై నాగరాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , మాజీ సిడిసి చైర్మన్ జూకూరి గోపాల్ రావు , మాజీ సర్పంచ్ చిన్న మోహన్ ఉన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి




**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 14:** కూసుమంచి మండలం హత్య తండా గ్రామానికి చెందిన బాదావత్ వీరన్న - నీల కుమారుడి రిసెప్షన్ కార్యక్రమాన్ని కూసుమంచి మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది.. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తుంబురు దయాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం ,మాజీ సర్పంచ్ చెన్న మోహన్ ,చాట్ల పరుశురాం కొండ మైపాల్, గుండా దామోదర్ రెడ్డి , బాదావత్ నరేష్ ,భారీ వీరభద్రం , జనార్దన్ గౌడ్ ,మల్లికార్జున్ గౌడ్ ,బానోతు రవి, కందునూరి లక్ష్మీనారాయణ ,ఏడుకొండలు గుగులోతు లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు అల్లె రాముకు సన్మానం



**నేటి సాక్షి కోరుట్ల టౌన్( గణేష్ గొల్లపల్లి ) :** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన జలంధర్ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ.జె.యూ) జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా గెలుపొందిన సీనియర్ జర్నలిస్టు అల్లె రాము గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మెన గంగాధర్, గుండరాపు ప్రసాద్, కొత్తపెల్లి కిష్టయ్య, మెట్రో న్యూస్ రిపోర్టర్ వనతడుపుల నాగరాజు, గుండారపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన వివాహ వేడుకలో ప్రముఖులు





**నేటి సాక్షి %-% కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల పట్టణంలో గురువారం ఆనందోత్సాహాల నడుమ వివాహ వేడుక ఘనంగా జరిగింది. పట్టణ బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ మాడవేణి నరేష్ కుమార్తె వివాహానికి ప్రాంతీయ నాయకులు, బంధుమిత్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భానికి ప్రత్యేక ఆకర్షణగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ ప్రముఖ నాయకులు సురభి నవీన్ కుమార్ స్వయంగా విచ్చేసి, నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. వారి సన్నిధి వేడుకకు మరింత శోభ చేకూర్చింది.వివాహ వేదికలో సురభి నవీన్ కుమార్ తో పాటు బీజేపీ, బి.జే.వై.ఎం. (భారతీయ జనతా యువ మోర్చా) నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

### పాత సంప్రదాయాన్ని గుర్తు చేసిన వివాహ వేడుక

ప్రస్తుత పెళ్లీలన్నీ ఫంక్షన్ లలో 'ఆర్టిఫిషియల్'గా జరుగుతోంటే..పెళ్లికూతురు తండ్రి మాడవేణి.నరేష్ హిందూ సాంప్రదాయం ప్రకారం అందరూ మరిచిపోయిన.. అందు బాటులో లేని 'కొబ్బరాకుల పందిరి' వేయించి ప్రత్యేకతను చాటుకున్నారు. అందమైన అలంకరణలతో, సాంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో వధూవరులు ఆశీర్వాదాలు స్వీకరించగా, అతిథులందరూ హర్షోత్సాహాలతో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు హాజరైన ప్రతీ ఒక్కరికి ఆతిథ్యం అందించి, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం, వేదిక నిండా మంగళధ్వనులు, తాంబూల సుగంధం అలరారుతూ, కోరుట్ల పట్టణంలో ఈ రోజు నిజమైన పండుగ వాతావరణాన్ని సృష్టించాయి.

### హాజరై ఆశీర్వదించిన ప్రముఖులు

ఈ వివాహ వేడుకకు బిజెపి..తో పాటు అన్ని పార్టీల నాయకులు కళాశాలల ప్రిన్సిపాల్ లు.. మాజీ కౌన్సిలర్ లు.. ఎంపిటీసిలు.. జడ్పిటీసిలు.. ఎంపిపీలు.. సర్పంచ్లు.. పార్టీల అధ్యక్షులు.. ఉద్యోగులు..ఉపాధ్యాయులు.. అంగన్వాడీ కార్యకర్తలు.. వైద్యులు.. వైద్యసిబ్బంది.. న్యాయవాదులు.. పోలీసులు.. పాత్రికేయులు పాల్గొని నూతన జంటకు ఆశీస్సులు అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

- అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం
- పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయండి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :**పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేలా అద్భుత ప్రణాళికలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ... వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. 2014బి 19 సంవత్సరం మధ్యలో చేసిన పనుల పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేసేలా చొరవ చూపాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కా ప్రణాళికతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి వేగరం చేస్తున్నారన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైన్లు మంచినీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల ఆదేశించారు.కూటమి ప్రభుత్వం ఏడాదిలో అద్భుత పాలన సాగించిందని, పులివెందుల ప్రజల సైతం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. పులివెందుల ప్రజలు 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యాన్ని చూశారన్నారు. కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రజలు అపూర్వం మద్దతు తెలిపారన్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. జగన్ పాలనలో దౌర్జన్యం అరాచకం విధ్వంసం రాజ్యమేలుతుందని... చంద్రన్న పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుం దన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో డ్వామా పిడి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ డి ఈ ఆదినారాయణ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల సూక్ష్మకళాకారుడి అద్భుత కళా ప్రదర్శన

- 'గుండుపిన్ను'పై 'జాతీయ జెండా'తో పరిగెత్తుతున్న మహిళ
- గౌరవ డాక్టరేట్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా. గుర్రం దయాకర్ సృష్టి





78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**నేటి సాక్షి జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఆవిష్కరణలతో ముగిసే వేడుక కాదు. దేశభక్తిని మన హృదయాల్లో నాటే స్ఫూర్తిదాయక సందర్భం. ఆ స్ఫూర్తినే అతి సూక్ష్మ పరిమాణంలో కళారూపంగా మలచి అందరినీ ఆశ్చర్యపరిచారు జగిత్యాల జిల్లా ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గౌరవ డాక్టరేట్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ గుర్రం దయాకర్.! ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్త ఆలోచనతో వినూత్న కళాఖండాలను రూపొందించే దయాకర్, ఈసారి 'గుండుపిన్ను'పై జాతీయ పతాకాన్ని పట్టుకుని పరిగెత్తుతున్న మహిళ విగ్రహాన్ని తయారు చేశారు.

### 10 గంటలపాటు నిర్విరామ కృషి

కేవలం కొన్ని మిల్లీమీటర్ల పరిమాణంలో ఉన్న ఈ విగ్రహాన్ని రూపొందించడం కోసం దాదాపు 10 గంటలపాటు అచంచలమైన కృషి చేశారు. మైనం, పెన్సిల్ కలర్స్, గుండు పిన్ను ం ఈ మూడే ఆధారంగా అత్యంత జాగ్రత్తగా చెక్కిన ఈ రూపం మైక్రోస్కోప్ లో మాత్రమే స్పష్టంగా కనిపించేంత నిశితంగా ఉంది. జాతీయ పతాకాన్ని ఎగరేస్తూ ముందుకు పరిగెత్తుతున్న స్త్రీ రూపం స్వేచ్ఛ, సమానత్వం, మహిళా శక్తి, దేశభక్తి ప్రతీకగా ప్రతిబింబించిందని ఆయన తెలిపారు."మన స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. మనం ఏ రంగంలో ఉన్నా దేశానికి గౌరవం తెచ్చేలా కృషి చేయాలి" అని దయాకర్ స్పష్టం చేశారు.

### గుండెల్లో దేశభక్తి.. సూక్ష్మంగా వెలుగులోకి..

పెద్ద వేదికలపై జరిగే వేడుకల మధ్యలో చిన్న గుండు పిన్నుపై పతాకాన్ని పట్టుకుని పరిగెత్తుతున్న మహిళ రూపం ం దయాకర్ కళలో దేశభక్తి ఎంత లోతుగా, ఎంత మమేకంగా నిండిందో స్పష్టంగా చెబుతోంది. ఇది కేవలం సూక్ష్మ శిల్పం కాదు త్రివర్ణ పతాక గర్వాన్ని ప్రతి భారతీయ హృదయంలో ముద్రించే కళాఖండం.!

# పులివెందుల విజయం ప్రజా విజయం

### పల్లం సరోజినీ జీవన్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** మూడు దశాబ్దాల తర్వాత ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ అందించటం జరిగిందని పులివెందుల ప్రజలకు స్వాతంత్రం వచ్చిందని ప్రజల స్వేచ్ఛ వాయువును పీల్చుకోవటం జరిగింది అని ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి గొప్ప విజయం అందించారని ,గతంలో నామినేషన్లు వేయటానికే భయపడే పరిస్థితుల నుండి జగన్ అడ్డాలో టిడిపి ఘన విజయం సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రివర్యులు నారా లోకేష్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం అని, త్వరలోనే వైసీపీ జండా పీకేయడం ఖాయమని, ప్రస్తుత ప్రజాస్వామ్య బద్ధంగా పులివెందులలో జరిగిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గెలవడం పట్ల, ఈ విజయం ప్రజల విజయం,కార్యకర్తల విజయం అని పల్లం సరోజిని జీవన్ ఒక ప్రకటనలో తెలియజేయడం తెపిపారు.